నవభూమి
www.navabhoomi.in
5
హైదరాబాద్
గురువారం
07 ఆగస్టు,2025

ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా ఘననివాళి

మహబూబాబాద్ టౌన్ ఆగస్టు 6, నవభూమి ప్రతినిధి: కాళోజీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 7 గంటలకు స్థానిక బస్టాండ్ కూడలిలో తెలంగాణ ఉద్యమ నేత ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ కమిషనర్ టి. రాజేశ్వరరావు హాజరై పూలమాలతో నివాళులు అర్పించారు. సమావేశానికి ఎన్. వెంకట్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ రాజేశ్వరరావు మాట్లాడుతూ, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం తన భావజాల వ్యాప్తి ద్వారా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలను సందర్శించి, సభలు, సమావేశాలు నిర్వహించి యువతలో స్వరాష్ట్ర ఆకాంక్షను రగిలించారని కొనియాడారు. ఆయన ఎన్నో పుస్తకాలు రచించి, స్వరాష్ట్ర సాధనే శ్వాసగా జీవించారని, వారి ఆశయాల సాధనకు ప్రతి తెలంగాణ పౌరుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు.అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ డోలి సత్యనారాయణ మాట్లాడుతూ, జయశంకర్ మహబూబాబాద్‌తో సహా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలను అనేకసార్లు సందర్శించి, ఉద్యమకారులతో సాన్నిహిత్యం పెంచుకున్నారని, నిదారంబర జీవితంతో తెలంగాణ సాధన కోసం విశ్రమించని మేధావిగా నిలిచారని అన్నారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ సలహాదారులు మైస నాగయ్య, ప్రధాన కార్యదర్శి పట్టాభి లక్ష్మయ్య, కోశాధికారి విష్ణువర్ధన్, ముఖ్య సలహాదారులు మైస శ్రీనివాసులు, పెద్ద వెంకన్న, గోనే శ్యామ్ రావు, కోట సుధాకర్, బి. శ్రీనివాస్ రెడ్డి, నరసింహారావు, మధుసూదన్ రెడ్డి, మద్దెర్ల రాజన్న, డోలి జగదీష్, జి. వెంకటేశ్వర్లు, బూర్ల ప్రభాకర్, రామకృష్ణారావు, తోలెం వెంకటేశ్వర్లు, నేతుల వెంకన్న, శ్రీహరి, దామోదర్, దేవేందర్ రెడ్డి, విద్యాసాగర్, రఫిక్, సంద వెంకన్న, బి. శ్రీనివాస్, మోహన్, పగడయ్య, రమేష్, సాగర్ తదితరులు పాల్గొన్నారు. టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాష్టి రమేష్, స్టేట్ కౌన్సిలర్ చుంచు శ్రీశైలం, జిల్లా కార్యదర్శి రాచకొండ ఉపేందర్, రామ లింగారెడ్డి, అంజన్న, చీకటి ఉపేందర్, మంగీలాల్, జయరాజ్, బద్రు, ఎస్. విద్యాసాగర్, సదయ్య నివాళులు అర్పించారు.

విద్యార్థులలో ఆత్మస్థైర్యాన్ని నింపాలి

పలిమెల మండల పర్యటనలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

మహదేవపూర్, ఆగస్ట్ 06, నవభూమి: మారుమూల అటవీ ప్రాంతమైన పలిమల మండలంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ బుధవారం విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మొదటగా పంకెన గ్రామంలోని కెజిబివి పాఠశాలను సందర్శించి 6వ తరగతి విద్యార్థులతో పాఠాలు చదివించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాలలోని స్టోర్ రూమ్, వంట గది, సైన్స్ ల్యాబ్ ను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి, భోజనంలో నాణ్యత తప్పనిసరిగా పాటించాలని సూచించారు. నాణ్యత లోపించకుండా చూసుకోవాలని, ఏవైనా జాప్యం లేదా నిర్లక్ష్యమైతే కఠిన చర్యలతో పాటు అవసరమైతే సస్పెన్షన్ చేసేందుకు కూడా వెనుకాడబోమని స్పష్టం చేశారు. విద్యార్థుల్లో ఆత్మ స్థైర్యాన్ని నింపాలని వారిలో ఉన్న ఆసక్తిని గమనించి ప్రోత్సహిస్తే అద్భుతమైన ఫలితాలు రాబొట్టొచ్చని సూచించారు.అనంతరం పలిమల మండలం కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సమీకృత కార్యాలయాల భవన నిర్మాణ పనులు,ఏంఆర్ సి భవనాలను పరిశీలించారు. ప్రాధమిక ఆరోగ్య కేంద్రానికి రోడ్డు, ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు విడుదల చేస్తామని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ క్యాంప్లెక్స్ నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఆదేశించారు.అనంతరం నర్సరీని పరిశీలించిన కలెక్టర్, నర్సరీలో వెదురు మొక్కల పెంపకం తీరును పరిశీలించారు. ఈ ప్రాంతం వెదురు మొక్కల పెంపకానికి అనుకూలం కావడంతో వెదురు మొక్కలు పెంపకానికి చర్యలు తీసుకోవాలని అటవీశాఖ అధికారులకు సూచించారు.అక్కడి నుంచి మొదెడు రేంజ్ పరిధిలోని దట్టమైన అడవిలో పర్యటించి అటవీ శాఖ వాచ్‌టవర్, అడవుల సంరక్షణ, పెంపకానికి తీసుకుంటున్న చర్యలను పరిశీలించారు.అటవీ శాఖ వాచ్ టవర్ ప్రాంతంలో మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు ఖాళీగా ఉన్న అటవీ భూముల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, తహసీల్దార్ అనిల్, ఎంపిడిఓ ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్

జయశంకర్ సార్ ఆశయాలను కొనసాగిద్దాం

చేవెళ్ల పార్లమెంటు ఇంచార్జ్ యాలాల మహేశ్వర్ రెడ్డి

చేవెళ్ల, ఆగస్టు06, నవభూమి: తెలంగాణ ఉద్యమ నేతగా, రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించి, నీళ్ల-నిధులు-నియామకాలలో తెలంగాణ నష్టపోయిందంటూ పలు సమావేశాలలో తన గొంతుక వినిపించిన తెలంగాణ ఉద్యమ మాష్టారు తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ 91వ జయంతి సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చేవెళ్ల పార్లమెంటు ఇంచార్జ్ యాలాల మహేశ్వర్ రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. ప్రొఫెసర్ జయశంకర్ చూపిన ఉద్యమపోరాట స్ఫూర్తిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జయశంకర్ సార్ ఆశయాలే ఈ రోజు తెలంగాణ రాష్ట్రానికి పునాది అని, స్వరాష్ట్ర కలల జెండాను ఎప్పటికీ వదిలిపెట్టని మహాత్ముడు జయశంకర్ సార్ అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జయశంకర్ సార్ తన జీవితాన్ని ధారబోసారని అన్నారు. స్వరాష్ట్ర సాధనలో దిక్సూచిగా నిలిచిన జయశంకర్ సార్ కీర్తి అజరామరమని, స్ఫూర్తి మరచిపోలేనిదని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని ధారబోసిన గొప్ప మహనీయుడని కొనియాడారు. తెలంగాణ ఉద్యమ భావజాల వ్యాప్తికి జయశంకర్ సార్ చేసిన కృషి అనిర్వచనీయమన్నారు. సార్ అడుగుజాడల్లోనే తెలంగాణ రాష్ట్ర పోరాటం కొనసాగిందన్నారు. తెలంగాణ సిద్ధాంతకర్తగా, ఉద్యమ స్ఫూర్తి ప్రధాతగా తెలంగాణ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయరన్నారు.

ప్రతి శుక్రవారం డ్రైను డే పకడ్బందీగా నిర్వహించాలి

జిల్లా వైద్య అధికారి డాక్టర్ వంశీకృష్ణ ట్రైన్ డే ట్రైన్

వీపనగండ్ల ఆగస్టు 7 నవభూమి: వీపనగండ్ల మండలం కల్వల గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పల్లె దావకాన పనులను పరిశీలించిన జిల్లా వైద్య అధికారి, ఈ సందర్భంగా జిల్లా వైద్య అధికారి వంశీకృష్ణ మాట్లాడుతూ,, నూతనంగా నిర్మిస్తున్న పల్లె దావకాన పనులు ను పరిశీలించి పనులు త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను కోరారు. అలాగే చిన్నపిల్లల టీకాలు ప్రతి శుక్రవారం డ్రైను డే ను ప్రతి గ్రామంలో పక్కడివందిగా నిర్వహించాలని సలహాలు సూచనలు వైద్య సిబ్బంది కి ఇచ్చారు.అలాగే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఆధ్వర్యంలో

ప్రజా యుద్ధ నౌక గద్దర్‌కు ఘననివాళులు

- గద్దర్ తన ఆట,పాటలతో పాలక వర్గాల దోపిడి, దౌర్జన్యాలపై ప్రజలను చైతన్యవంతం చేశాడు
- సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామెర గట్టయ్య

కాటారం,ఆగస్టు 6 నవభూమి ప్రతినిధి:ప్రజా యుద్ధ నౌక గద్దర్ వర్ధంతి సందర్భంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం కార్యాలయంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ (టీపీఎఫ్) జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ ఆధ్వర్యంలో సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామెర గట్టయ్య ముఖ్య అతిథిగా ప్రజా సంఘాలతో కలిసి కామ్రేడ్ గద్దరన్న చిత్ర పటానికి పూల మాలలతో ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గట్టయ్య మాట్లాడుతూ కామ్రేడ్ గద్దర్ అన్న తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయ సాధన ప్రజాస్వామిక తెలంగాణ కోసం ప్రజలు పోరాడవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని గద్దర్ అన్న విప్లవ సాంస్కృతికోద్యమ సారధి ప్రజా యుద్ధ నౌక గద్దర్ అన్న తన ఆట, పాట మాటల తో పాలకవర్గాల దోపిడి దౌర్జన్యాల పై ప్రజల్ని చైతన్యవంతం చేయడమే కాకుండా ప్రజా ఉద్యమాల వైపు నడిపించడానికి ఆయన చేసిన కృషి ఎనలేని దని అన్నారు.యువతరాన్ని విప్లవ ఉద్యమం వైపు ఆకర్షించడంలో ఆయన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంత దోహదం చేశాయి అని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో సింగరేణి గని కార్మికులను సమీకరించడానికి బావి నుండి బావి కార్యక్రమం తెలంగాణ కొంగు బంగారం సింగరేణిలో ఎంతో స్ఫూర్తి నిచ్చిందన్నారు.ఆయన ఆట పాట మాట ను నిర్మూలించడానికి రాజ్యం కాల్చిన తూటాలను సైతం ధిక్కరించి రాజ్య హింసను దోపిడి వ్యవస్థను ఎండ కట్టిందని తెలిపారు.సాంస్కృకోద్యమానికి ఆయన లోటు ఎనలేనిది,ప్రజా గళాలు,కళాలు కలుషిత మవుతున్న నేటి సాంస్కృతిక ఉద్యమ, భావ వాదం వైపు కొట్టుకుపోతున్న తరుణంలో ఆయన లోటు తీర్చలేనిదన్నారు.ఆయన వదిలి వెళ్ళిన విప్లవ సాంస్కృతిక ఉద్యమ బాధ్యతను భుజానికి ఎత్తుకుందాం అని,ఇదే ఆయనకు మనం ఇచ్చే ఘనమైన నివాళి అని పేర్కొన్నారు. అమరుడు గద్దర్ అన్నకు సింగరేణి ఉద్యోగుల సంఘం ప్రజా సంఘాలు నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో నాయకులు దాసరి జనార్ధన్,దుబాసి పార్వతి, కర్ణాటక సమ్మయ్య,అయితే బాపు,కోడి మేత సరస్వతి,సంజీవ్,వావిలాల లక్ష్మణ్,దేవి సత్యం, రాసమల్ల భద్రయ్య,జైపాల్ సింగ్,అక్కల బాపు, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

కేంద్రమంత్రి గజేంద్రసింగ్‌ను

మర్యాదపూర్వకంగా కలిసిన వరంగల్ ఎంపి

- వరంగల్ పార్లమెంటు సభ్యురాలు డాక్టర్,కడియం.కావ్య

జనగామ నవభూమి ప్రతినిధి: కేంద్ర పర్యాట సాంస్కృతిక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ను వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్యతో పాటు ఎమ్మెల్సీ ఎమ్మెల్యేలు మర్యాదపూర్వకంగా బుధవారం కలిశారు. ఈసందర్భంగాఉమ్మడి వరంగల్ జిల్లాలోని చారిత్రక ఆలయాలను అభివృద్ధి చేయాలంటూ కేంద్రమంత్రికివినతి పత్రం అందజేసినట్లు తెలిపారు.వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య విజ్ఞప్తి పట్ల సానుకూలంగా కేంద్రపర్యాటకమంత్రి గజేంద్రసింగ్ షేకావత్ స్పందించారు.ప్రసాద్ పథకం కింద వరంగల్ ఆలయాల పునరుద్ధరణకు కేంద్రమంత్రి హామీ ఇచ్చారు.ఉమ్మడి వరంగల్ జిల్లాలోని చారిత్రక ఆలయాలు, కాకతీయ వారసత్వ సంపదను పునరుద్ధరించాలంటూ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ, కె ఆర్ నాగరాజు, ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్యలతో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కేంద్ర పర్యాట, సాంస్కృతిక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ను మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పలు ఆలయాల అభివృద్ధిపై కేంద్ర మంత్రితో సుదీర్ఘంగా చర్చించారు. తెలంగాణ రాష్ట్ర సంస్కృతి ఆధ్యాత్మికవారసత్వాన్నిభవిష్యత్ తరాలకు అందించాలంటే ఆలయాల పునరుద్ధరణ పనులు చేపట్టాల్సిన అవసరం ఉందని కేంద్రమంత్రికి ఎంపీ వివరించారు. ఆలయపునరుద్ధరణతోస్థానికంగా ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని తెలిపారు.ప్రధాన ఆలయాలకు కేటాయించాల్సిన నిధుల వివరాలను కూడా కేంద్ర మంత్రికి అందజేశారు. అందులో భాగంగా వరంగల్ వేయి స్తంభాల ఆలయంలోని కల్యాణ మండపం మరమ్మతులు, విగ్రహ ప్రతిష్టాపన, పార్కింగ్ శౌచాలయాల కోసం 75 కోట్లు శ్రీ భద్రకాళి ఆలయంలోని మహా మండపం పునర్నిర్మాణం, పర్యాటక సదుపాయాల కోసం 100 కోట్లు,చిల్పూర్లోని శ్రీ బుగులు వెంకటేశ్వరస్వామి ఆలయం (తెలంగాణ తిరుపతి)లోని భక్తుల వసతిగదులు, కొండపైకి రవాణా మార్గం కోసం 9.97 కోట్లు, భూపాలపల్లి జిల్లాలోని నపాక ఆలయం, కోటగుళ్లు రెడ్డిగుడి ప్రత్యేక శిలలపై నిర్మితమైన ఆలయాల పునరుద్ధరణకు నిధులు కేటాయించాలని కోరారు. అలాగే వరంగల్ కోటలో ఉన్న 14 ఆలయాలకు పునరుద్ధరణ పనులకువిధులుకేటాయించాలని ఎంపీ కేంద్ర మంత్రిని కోరారు.మొత్తం185 కోట్లతో ఆలయాల పునరుద్ధరణ పనులు చేపడితే వరంగల్ నగరం ఆధ్యాత్మిక, సాంస్కృతిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దపడుతుందని తెలియ జేశారు.వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య విజ్ఞప్తుల పట్ల సానుకూలంగా స్పందించిన కేంద్ర పర్యాటక, సాంస్కృతిక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ వరంగల్ ప్రాచీన ఆలయాలను ప్రసాద్ పథకంలో చేర్చనున్నట్లు హామీఇచ్చారు. ఈమేరకువరంగల్ ఎంపీ డాక్టర్ కడియం.కావ్య ఎమ్మెల్సీ,ఎమ్మెల్యేలుకేంద్రమంత్రికి ప్రత్యేకకృతజ్ఞతలుతెలియజేశారు

బీసీలకు 42శాతం రిజర్వేషన్కు

ఢిల్లీ ధర్నాలో పాల్గొన్న నాయకులు

జనగామ నవభూమి ప్రతినిధి ఆగస్టు(6): బీసీలకు42శాతం కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాధర్నాలో స్టేషన్ ఘనపూర్ నాయకులు పాల్గొన్నారు. పెద్దలు మాజీఉపముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అదేశాల మేరకు ఢిల్లీలో ధర్నాకు స్టేషన్ఘనపూర్ నియోజక వర్గంనుండిపాల్గొనడంజరిగిందని నాయకులు తెలిపారు.అనంతరం ఢిల్లీలోనివరంగల్పార్లమెంట్ఎంపి కడియం.కావ్యతో పాటు స్టేషన్ ఘనపూర్ ఏమ్మెల్యే కడియం.శ్రీహరిని మర్యాద పూర్వకంగా కలసి మాట్లాడడం జరిగిందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈకార్యక్రమంలో బానోతు రాజేష్ నాయక్,రంగు.రమేష్గోడ్,ఏదునూర్.రవీందర్,పులి. యాకయ్య, మందపురం అనిల్, కోడారి సాంబరాజు,కోతి రాములు తదితరులు పాల్గోన్నారు.

తీజ్ పండుగ ఉత్సవాలలో

ముఖ్య అతిథిగా పాల్గొన్న పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

రాయపర్తి జులై ఆగస్టు 6 (నవభూమి) రాయపర్తి మండలం శివరామాపురం గ్రామం సుభాష్ తండా లో.స్థానిక నాయకులు, తండా ప్రజల పిలుపు మేరకు తీజ్ పండుగ ఉత్సవాలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న.ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి మరియు బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మునవత్ నర్సింహా నాయక్, మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ ఎనగందుల యకనరాయణ, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, ఐత రామ్ చందర్, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు లేతకుల మధుకర్ రెడ్డి, పెరటి యాదవ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్, కోలా సంపత్ గ్రామ పార్టీ అధ్యక్షులు భూక్య జగన్, మండల పార్టీ ముఖ్య నాయకులు బొడ్డు రంగయ్య, గబ్బేట యాకయ్య, సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, ఉబ్బని సింహాద్రి, ఐత రాజు, బల్లెం యాదగిరి, ఉబ్బని మధు, చందు లక్ష్మన్, ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీలో ధర్నా చేయడం కాదు ముందుగా బీసీ విద్యార్థులకు ఫీజు రీయంబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి

బీసీల మీద ప్రేమ చూపాలన్న బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి

సిరిసిల్ల ఆగస్టు 6 నవభూమి బ్యూరో :ఢిల్లీలో జంతర్ మంతర్ కార్యక్రమంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ కోసం బిజెపిని బదనాం చేసే కార్యక్రమం చేస్తున్నారు.కామారెడ్డి డిక్లరేషన్‌లో 42 శాతంకు 42 శాతం మొత్తం ఇస్తామన్నారు ముస్లింలకు 10% ఇస్తామని చెప్పలేదు. స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్ బట్టి ఎన్నికలు జరుగుతుంటే స్థానిక సంస్థల రిజర్వేషన్ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలన్నారు.మతపరమైన రిజర్వేషన్ ఏదైతే ఉందో అది చేయడానికి వీలు లేదని సుప్రీంకోర్టు చెప్పింది ఆర్టికల్ నెంబర్ 243 ప్రకారం కమిట్మెంట్ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం చేయాలి.ముస్లింలు ఉన్నదే 12 శాతం దానికి 10% ఏ రకంగా ఇయాలో రాష్ట్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు.బీసీ లందరూ బిజెపికి అనుబంధంగా ఉన్నారనే అక్కసుతోనే ఈ ప్రక్రియ చేస్తున్నానని అన్నారు బీసీల మీద నిజంగా ప్రేమ ఉన్నట్లయితే బీసీ విద్యార్థులకు 8000 కోట్ల రూపాయలు ఫీజు రియంబర్స్మెంట్ ఎందుకు విడుదల చేయడం లేదని ప్రశ్నించారు.బీసీ రిజర్వేషన్ కు బిజెపి ప్రభుత్వం వ్యతిరేకమని రాష్ట్ర ప్రభుత్వాలు మాట్లాడుతున్న తీరు హాస్యాస్పదంగా ఉందన్నారు.రాష్ట్రంలో 1,86 వేల కోట్ల నిధులతో విశ్వబ్రాహ్మణ పథకంతో పేద విశ్వబ్రాహ్మణులను ఆదుకున్నది కేవలం బిజెపి ప్రభుత్వమేనని గుర్తించాలన్నారు.దీనికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దలు సమాధానం చెప్పాలన్నారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి, పట్టణ పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్,వివిధ మండలాల అధ్యక్షులు, జిల్లా బీజేవైఎం అధ్యక్షులు రాజిరెడ్డి, మరియు జిల్లా కార్యవర్గం పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్

జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

సిరిసిల్ల ఆగస్టు 6 నవభూమి బ్యూరో: జీవితమంతా తెలంగాణ ఉద్యమానికి, స్వరాష్ట్ర ఏర్పాటుకు అంకితం చేసిన గొప్ప విద్యా వేత్త ఆచార్య జయశంకర్ అని , వారి సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బుధవారం తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ గారి జయంతి పురస్కరించుకుని వారి చిత్ర పటానికి కలెక్టర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ నే తన ఆశ, శ్వాసగా జీవించి ఉద్యమానికి దిక్సూచిగా నిలిచారని కొనియాడారు. తెలంగాణ తొలి దశ ఉద్యమంలో పోరాడి మలి దశ ఉద్యమంలో స్వరాష్ట్ర సాధనకు ఆచార్య జయశంకర్ మార్గదర్శనం గా నిలిచారన్నారు.ఆచార్య జయశంకర్ మన మధ్య లేనప్పటికీ.. మన అందరి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని వెల్లడించారు. ఆచార్యుని ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డి.పి.ఆర్.ఓ., వి.శ్రీధర్, జిల్లా యువజన స్పోర్ట్స్ అధికారి రాందాస్, ఎడి మైనింగ్ క్రాంతి కుమార్ కలెక్టరేట్ పర్యవేక్షకులు రాంచందర్, సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

రామాలయాన్ని దేవాదాయ శాఖలో విలీనం చేస్తే పోరాటం తప్పదు

మెదక్ నవభూమి ప్రతినిధి : కోదండ రామాలయం ను దేవాదాయ శాఖ లో విలీనం చేస్తే పోరాటం తప్పదనీ ఆలయ చైర్మన్ బండ నరేందర్ అన్నారు. బుధవారం మెదక్ పట్టణం లోని శ్రీ కోదండ రామాలయం లో ఆలయ చైర్మన్, సభ్యుల ఆధ్వర్యం లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ బండ నరేందర్ మాట్లాడుతూ ఎలాంటి అభివృద్ధి లేకుండా ఉన్న శ్రీ కోదండ రామాలయం లో శ్రీరామ నవమి, ఉగాది, ధనుర్మాస ఉత్సవాలు, వైకుంఠ ఏకాదశి, శివరాత్రి, వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణ చేసేందుకు గత కొన్ని సంవత్సరాలు గా ఆలయ కమిటీ నీ ఏర్పాటు చేసుకొని ఆలయ ప్రాంగణం లొని దుకాణ సముదాయం ఏర్పాటు చేసి ఆ ఆదాయం ,మరియు దాతల సహకారంతో ఈ కార్యక్రమాలు నిర్వహించి నట్లు పేర్కొన్నారు.అలాగే ఈ మధ్యనే తను కమిటీ బాద్యులు ఆలయ ఆదాయాన్ని స్వంత ఖర్చులకు వినియోగించినట్లు కొందరు పని కట్టుకొని ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. దేవుని సొమ్ము తినే మనుషులం కాదన్నారు. ఇప్పటికైనా ఆలయ అభివృద్ధి కోసం మా కార్యవర్గం రాజీనామాకు సిద్ధంగా ఉన్నామని ముఖ్యంగా ఆలయాన్ని దేవాదాయ శాఖ లో విలీనం చేస్తే ఊరుకోం అని కొత్త కమిటీ ఏర్పాటు చేసిన వారికి సహాయ సహకారాలు అందజేస్తున్నామన్నారు. ఇప్పటికైనా భక్తులు ఆలయాన్ని దేవాదాయ శాఖ లో విలీనం కాకుండా అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. అనంతం విశ్వహిందు పరిషత్ బాద్యులు మాట్లాడుతు ఆలయం విలీనం కాకుండా విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని పేర్కోన్నారు. ఈ సమావేశం లో మల్లేశం,శ్రీనివాస్, బాలరాజు, బద్రి, పురుషోత్తం, కాశీ తో పాటు ఆలయ అర్చకులు,బీజేపీ నాయకులు ఉన్నారు.

నవభూమి
www.navabhoomi.in
6
హైదరాబాద్
గురువారం
07, ఆగస్టు,2025

ముందస్తు మధ్యాహ్న భోజన కార్మికుల అరెస్టు: సిఐటియు ఖండన

సిరిసిల్ల ఆగస్టు 6 నవభూమి బ్యూరో :ప్రజాస్వామ్యబద్ధంగా, రాజ్యాంగబద్ధంగా నిరసన, ధర్నా చేసుకునే హక్కు లేకుండా ప్రభుత్వాలు అణి చి వేత ధోరణి ఏదైతే ఉందో ప్రభుత్వాలు మానుకోవాలి. కార్మికులు ధర్నా చేసే హక్కులను కాలరాస్తున్నాయి. రాజన్న సిరిసిల్ల జిల్లాలో మధ్యాహ్న భోజన కార్మికులను రాష్ట్ర సీఐటీయూ పిలుపులో భాగంగా చలో హైదరాబాద్ విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమానికి వెళుతున్న క్రమంలో ఈ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తుంది.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వ చ్చేముందు మధ్యాహ్న భోజన కార్మికులకు పదివేల రూపాయలు ఇస్తామని చెప్పి వాగ్దానం ఇచ్చి అధికారంలోకి వచ్చి దాదాపు 20 నెలలు కావస్తున్న కూడా ఆ దిశగా అమలు చేయడం లేదు. అదే సందర్భంలో మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు, కోడిగుడ్ల బిల్లులు, గౌరవేతనం, నెలల తరబడి రాకపోవడం వల్ల మధ్యాహ్న భోజన కార్మికులు ఆర్థికంగా నలిగిపోతున్న కూడా ఈ ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికుల విషయంలో సానుకూలంగా స్పందించకపోవడం వల్ల ఈరోజు అనగా 6, తేదీన చలో హైదరాబాద్ విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమానికి వెళు తున్నటువంటి కార్మికులను , నాయకులనుముందస్తు అరెస్టు చేయడాని తీవ్రంగా తప్పు పట్టడం జరుగుతుంది.జిల్లా సీఐటీయూ అధ్యక్షులు ఎగమాటి ఎల్లారెడ్డి , అలాగే మధ్యాహ్న భోజన కార్మికులను వెంటనే విడుదల చేయాలి, అలాగే తక్షణమే ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పూర్తిగా నెరవేర్చాలని చెప్పి ఈ సందర్భంగా పత్రిక ముఖంగా మధ్యాహ్న భోజన రంగం జిల్లా కార్యదర్శి గురజాల శ్రీధర్ డిమాండ్ చేయడం జరిగింది

కొప్పునూరు ఎస్సీ బాలుర హాస్టల్ విద్యార్థులకు వైద్య పరీక్షలు

చిన్నంబావి ఆగస్టు 6 నవభూమి: చిన్నంబావి మండలం లోని కొప్పునూర్ ఎస్సీ హాస్టల్ విద్యార్థులనుఉద్దేశించి ఆరోగ్య%శీ% పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు వివరిస్తున్న మెడికల్ ఆఫీసర్,భాగ్యశ్రీ.హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి బుధవారం హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ శ్రీమతి భాగ్యశ్రీ మాట్లాడుతూ– విద్యార్థులందరు ముఖ్యంగా వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు.ప్రతిరోజూ నీళ్లు ఎక్కువగా తాగాలన్నారు.అనంతరం హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ – మన ఆరోగ్యం బాగుండాలంటే ప్రతి ఒక్కరు పుష్టికరమైన ఆహారం తినడంతో పాటు,పరిసరాలలో కూడా నీళ్లు నిలువకుండ చూసుకోవాలన్నారు.ఈ విధంగా చేయడం వలన దోమలు,ఈగలకు దూరంగా ఉండడమే కాకుండా,మలేరియా,డెంగీ వంటి వ్యాధులు మనదరిచేరవాన్నారు.మన చేతి,కాళ్ళ గోర్లు పెరగకుండా ఎప్పటికప్పుడు కత్తిరించుకోవాలన్నారు. ప్రతిరోజూ ఉదయం,రాత్రికి బ్రష్ తో నోటి పళ్ళు శుభ్రం చేసుకోవాలన్నారు.ప్రతి రోజూ విధిగా స్నానం చేసి,ఉతికిన బట్టలు ధరించాలన్నారు.సమయానికి భోజనం చేసి,నిర్ణిత వేళలో నిద్ర పోవాలని సూచించారు.అన్నిటికన్నా వ్యక్తిగత పరిశుభ్రత ముఖ్యం అన్నారు.ఈ కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి తో పాటు మెడికల్ ఆఫీసర్ భాగ్యశ్రీ,,హెల్త్ అసిస్టెంట్ జయమ్మ,ఆశా కార్యకర్తలు ఈశ్వరమ్మ,యశోదమ్మ,సీత,రాజేశ్వరి పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాలలో జయశంకర్ సార్ జయంతి ఉత్సవాలు

చిన్నంబావి ఆగస్టు 6 నవభూమి : చిన్నంబావి మండలంలోని కొప్పునూరు గ్రామంలో గల ప్రాథమిక పాఠశాల యందు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి ని ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ అనుకలి శివరాముడు జయశంకర్ జీవిత విజ్ఞానాన్ని విద్యార్థులకు వివరించారు. విద్యార్థులందరూ ఉత్సాహంగా పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాలతో జయంతిని పురస్కరించుకున్నారు. జయశంకర్ సేవలను గుర్తు చేసుకుంటూ వారి స్ఫూర్తిని విద్యార్థులు అనుసరించాలని ఉపాధ్యాయులు మధు సూచించారు.అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామస్థులు, తల్లిదండ్రులు కూడా ఈ కార్యక్రమానికి హాజరై జయంతి వేడుకలను మరింత ఘనత పెంచారు. చివరిగా, విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేయడం జరిగింది

కేంద్రప్రభుత్వం బీసీ బిల్లును ఆమోదించాలి

చేవెళ్ల, ఆగస్టు 06,నవభూమి:కేంద్ర ప్రభుత్వం మొద్దు నిద్ర విడనాడి బీసీల డిమాండ్స్ ఆమోదించాలని బీసీ హక్కుల సాధన సమితి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్నాటి యాదయ్య అన్నారు. బుధవారం శంషాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన బిసి హక్కుల సాధన సమితి సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘాలు దేశ రాజధాని ఢిల్లీలో బీసీ డిమాండ్స్ పై పోరాటాలు ధర్నాలు ఆందోళనలు చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం స్పందించకపోవడం బాధాకరం అన్నారు. స్థానిక సంస్థలలో ,విద్యా ఉద్యోగ రంగాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ శాసనసభలో ఏకగ్రీవంగా ఆమోదించి గవర్నర్ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి పంపించి నెలలు గడుస్తున్నా కేంద్ర ప్రభుత్వం మొద్దు నిద్ర వీడటంలేదన్నారు. బీసీ ప్రధానమంత్రిని చేస్తామని చెప్పుకునే మోడీ బీసీల డిమాండ్స్ పట్టించుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్రంలోని బిజెపి ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు శాసనసభలో,శాసనమండలిలో బిల్లుకు మద్దతు పలికి , కేంద్రంలో దానిని వ్యతిరేకించడం ద్వంద వైఖరికి నిదర్శనం కాదా అని అన్నారు. మేము అధికారంలోకి వస్తే బీసీనే ముఖ్యమంత్రి చేస్తామని ప్రకటించిన బిజెపి స్థానిక సంస్థలలో బీసీలకు రిజర్వేషన్ పెంచే విషయంలో ఆడుతున్న నాటకంతో దాని బీసీ వ్యతిరేక నిజ స్వరూపం బయటపడుతున్నదన్నారు. రాష్ట్రం నుండి మంత్రులుగా ఉన్న కిషన్ రెడ్డి బండి సంజయ్ తెలంగాణ ఎంపీలు అరవింద్ తో సహా మిగతా ఎంపీలు కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి నలబై రెండు శాతం రిజర్వేషన్ బిల్లులను రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్పించే విధంగా కృషి చేయకపోతే చరిత్రలో బీసీ ద్రోహులుగా మిగిలిపోతారని ఆయన హెచ్చరించారు. బీసీ డిమాండ్స్ పై ఇండియా కూటమి పార్లమెంట్ సభ్యులు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని వారికి విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలి అన్నారు బిసి సంఘం నాయకులు ఎం. ప్రభు లింగం. బాతరాజు నర్సింహ ఎం. నరేందర్ ఆర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ

ఢిల్లీ ధర్నాలో పాల్గొన్న పాలకుర్తి ఎమ్మెల్యే

పాలకుర్తి నవభూమి ఆగస్టు 06: ఢిల్లీ జంతర్ మంతర్ బీసీలకు న్యాయమైన 42% రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా మహాధర్నా నిర్వహించారు. టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఆహ్వాన మేరకు ఈ ధర్నా నిర్వహించారు.ఈ మహాధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ హాజరై నాయకత్వం వహించారు.రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు, టీపీసీసీ ప్రముఖులు, బీసీ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పెద్దఎత్తున ఈ ధర్నాలో పాల్గొన్నారు. ఈ మహాధర్నాలో పాలకుర్తి శాసన సభ్యులు మామిడాల యశస్విని రెడ్డి కూడా పాల్గొని బీసీల హక్కుల సాధన కోసం తమ మద్దతును ప్రకటించారు.ఈ సందర్భంగా పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి మాట్లాడుతూ..బీసీలకు న్యాయమైన 42% కోటా కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కనబరుస్తోంది.తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు న్యాయమైన ప్రాతినిధ్యం కల్పించడమే కాకుండా దేశవ్యాప్తంగా బీసీ హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ పోరాడుతోంది.బీసీల హక్కులు రావాల్సిందే అని అన్నారు.ఈ సందర్భంగా ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ.. బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించకుండా దేశ అభివృద్ధి సాధ్యం కాదు. కాంగ్రెస్ పార్టీ బీసీల హక్కుల కోసం రాజీ పడదని, కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు ఈ పోరాటాన్ని దేశవ్యాప్తంగా విస్తరిస్తామని హితవు పలికారు.ఈ ధర్నాలో తెలంగాణ రాష్ట్రం నుండి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, మహిళా నేతలు, యువజన ప్రతినిధులు, బీసీ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొని,బీసీలకు 42% కోటా మా హక్కు బీసీలకు న్యాయమైన ప్రాతినిధ్యం కావాలి వంటి నినాదాలతో జంతర్ మంతర్ ప్రాంగణాన్ని మార్మోగించారు.

పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి



బోధిధర్మ యోగ అండ్ హెల్త్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

సిపిఆర్‌పై అవగాహన

భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఆగస్టు 06: నేటి సమాజంలో అకస్మాత్తుగా వస్తున్న గుండెనొప్పుల కారణంగా ప్రతి ఒక్కరికి సిపిఆర్ పై అవగాహన ఉండాలని మండల వైద్యాధికారి శ్రీవాణి తెలిపారు.పురపాలక కేంద్రంలో బుధవారం స్థానిక బాలాజీ ఫంక్షన్ హాల్ లో బోధిధర్మ యోగ అండ్ హెల్త్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సి పి ఆర్ గుండెనొప్పి వచ్చినప్పుడు అందించాల్సిన ప్రధమ చికిత్సపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆమె హాజరై గుండె నొప్పి వచ్చి పడిపోయిన వ్యక్తులకు ఏ విధంగా చికిత్స అందించాలి అనే అంశాలను సభ్యులకు వివరించారు అలాగే చిన్నపిల్లలకు గుండె నొప్పి వస్తే వారికి అందించాల్సిన చికిత్స విధానాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి సమాజంలో ఆహారంలో వచ్చే మార్పుల వల్ల గుండె నొప్పులు సర్వసాధారణమైందని ఆమె తెలిపారు . సిపిఆర్ కి పై అవగాహన లేక చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారని సిపిఆర్ పై అవగాహన ఉంటే ఒక వ్యక్తి ప్రాణాన్ని నిలబెట్టి ఆస్కారం ఉంటుందని ఆమె తెలియజేశారు. దీనికి అనుగుణంగా ప్రతి ఒక్కరు సిపిఆర్ పై అవగాహన కలిగి ఉండాలని ఆమె కోరారు. సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే నిత్యం యోగ ,వ్యాయామం, ఆహార నియమాలు కచ్చితంగా పాటించాలని తద్వారా అనే ప్రతి ఒక్కరు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు సంస్థ అధ్యక్షుడు డాక్టర్ సీతా భాస్కర్, యోగా శిక్షకురాలు కొయ్యడ సంధ్య, ఆరోగ్య కార్యకర్త లక్ష్మణ బాబు, సంస్థ ఉపాధ్యక్షుడు కొయ్యడ లింగస్వామి, ప్రధాన కార్యదర్శి చింతల రామకృష్ణ, సహాయ కార్యదర్శి రణం రాజశేఖర్, దోర్నాల బాలరత్నం, కోశాధికారి కొండమడుగు మల్లేష్, ప్రచార కార్యదర్శి సిరిమల్లె పరమేష్,, సంస్కృతిక కార్యదర్శి వనం వెంకటేష్, యోగ ఆర్గనైజర్ భామండ్ల రాజు,కార్యవర్గ సభ్యులు విదం విష్ణు,సీత జగదీశ్వర్, కటిక ఐలయ్య సభ్యులు చింతకింది కిరణ్, కేమ విష్ణుమూర్తి,చిలువేరు బాలనరసింహ, జింకల యాదగిరి, సీత కృష్ణ, గోశిక విష్ణు, ధరావత్ బాలాజీ, సురకంటిబలరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

జయశంకర్ సార్,గద్దర్‌ల స్ఫూర్తిని కొనసాగించాలి

◆ తెలంగాణ విద్యావికాస వేదిక కన్వీనర్ ప్రభాకర్

మిర్యాలగూడ ఆగస్టు 6:–తెలంగాణ రాష్ట్రాన్ని ఆర్థిక, రాజకీయ సామాజిక సాంస్కృతిక రంగాల్లో సకల జనుల ఆకాంక్షలను నెరవేర్చే ప్రజాస్వామిక తెలంగాణగా మార్చడమే ప్రొఫెసర్ జయశంకర్ సార్ కి గద్దర్ లకు ఇవ్వవలసిన నివాళని తెలంగాణ విద్యా వికాస వేదిక కన్వీనర్ కస్తూరి ప్రభాకర్ అన్నారు.బుధవారం జయశంకర్ సార్ 91వ జయంతి సందర్భంగా బీసీ భవన్ లో జరిగిన ఆయన సంస్మరణ గద్దర్ వర్ధంతిలో మాట్లాడుతూ తెలంగాణ పాలించుకునే అవకాశం మాత్రమే వచ్చింది కానీ జయశంకర్ సార్ కోరుకున్నట్లు బహుజన రాజ్యాధికారం కానీ సకల జనుల ఆకాంక్షలు కానీ నెరవేర్చే ప్రయత్నం కొనసాగించాలని అన్నారు.తెలంగాణలో విద్య వైద్యం అన్ని రంగాలు ఉచితంగా ప్రజలకు అందుబాటులోకి రావడంతో పాటు నీళ్లు నిధులు నియామకాల్లో తెలంగాణ లక్షలాదిమంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించే దిశలో తెలంగాణ ఎదగవలసి ఉన్నది అందుకు జయశంకర్ సార్ ఆలోచన విధానాన్ని అధ్యయనం చేసి పోరాడాలని అన్నారు.అమ్మ తెలంగాణమా ఆకలికేకల గానమా అని, ప్రజాస్వామిక తెలంగాణ ఆశయంగా తెలంగాణ ఆవిష్కరణకు కారణమైన ఆర్టికల్ 3 రాజ్యాంగాన్ని ప్రచారం చేయడం చివరగా తన లక్ష్యంగా పెట్టుకున్న గద్దర్ కు నివాళులర్పించారు. సామాజికవేత్త డాక్టర్ రాజు మాట్లాడుతూ తెలంగాణ కోసం అమరుల త్యాగాలను గుర్తించుకొని భావి పౌరులకు వాళ్ళ త్యాగాలు ద్వారా భవిష్యత్తును మార్చుకునే స్ఫూర్తిని కొనసాగించాలని అన్నారు. దళిత బహుజన వర్గాలను గుడుల చుట్టూ తిప్పి బడులకు దూరం చేయడం వల్ల అజ్ఞానం అంధకారం కొనసాగుతుందని బహుజన వర్గాలన్నీ చదువుతూ ఎదగాలంటే బడులు కళాశాల చుట్టూ తిరగాలని కోరారు. ఈ సందర్భంగా దాసరాజు జయరాజు, కోల సైదులు ఈశ్వరచారి అధ్యక్షతన నాగార్జునచారి జయశంకర్కు పూలమాలలు వేసి నివాళి అర్పించగా. పెద్ది శ్రీను దుర్గాప్రసాద్ వినబోయిన శీను, ఇలియాస్ ఖాన్, ఎల్లయ్య తదితరులు దండ వేసి జోహార్లు అర్పించారు.అనంతరం గద్దర్ రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగించడానికి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడంతో పాటు మేమేంతో మాకంతా అనే ప్రజాస్వామిక హక్కుని కాపాడాలని రాజ్యాంగ పరనం డాక్టర్ రాజు చేపించారు. సమావేశంలో వివిధ కుల ప్రజాసంఘాల నాయకులు విద్యావంతులు పాల్గొన్నారు

ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటానికి

ఘన నివాళులర్పించిన బీఆర్ఎస్ నేతలు

మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 6:– మిర్యాలగూడ పట్టణం బీఆర్ఎస్ కార్యాలయంలో తెలంగాణ సిద్ధాంతకర్త, తెలంగాణ రాష్ట్ర సాధన రూపశిల్పి ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా బుధవారం అయన చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జయశంకర్ సార్ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని అర్పించారు. మాజీ సిఎం, బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ కి పలు సూచనలు చేస్తూ ఎప్పటికప్పుడు ఉద్యమ జ్వాలాన్ని నింపుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడానికి ప్రధాన భూమిక పోషించారని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, ఎడవెల్లి శ్రీనివాసరెడ్డి, అన్న భీమోజు నాగార్జునచారి, పెద్ది శ్రీనివాస్ గౌడ్, ఎండి ఇలియాస్ ఖాన్ ఎండి షోయబ్ ,పూనాటి లక్ష్మీనారాయణ, డి. వెంకటేష్ ,గుడిసె దుర్గప్రసాద్, చిట్టిపోలు వెంకటేశ్వర్లు, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, జానకిరెడ్డి, సందేశ్ అంజన్ రాజు, తిరందాసు విష్ణు, మాలావత్ రవీందర్ నాయక్, మునినాయక్, మన్నెం శ్రీనివాస్ రెడ్డి, కొర్రపిడత లింగరాజు, పగిడిమర్రి నాగేంద్రచారి, గౌతమ్, జిడిఆర్ జానీ, గౌటే కనకయ్య, పెరుమాళ్ళ శ్రీనివాస్, కొంచెం రాజ్ కుమార్, చిన్ననాయక్, షేక్ ఫయాజ్ ఉన్నారు



ప్రజా యుద్ధ నౌక గద్దర్ ఆశయాలను కొనసాగిద్దాం

అంబేద్కర్ కూడలిలో ఘనంగా గద్దర్ రెండవ వర్ధంతి

కాటారం,ఆగస్టు 6 నవభూమి ప్రతినిధి:తెలంగాణ సాంస్కృతిక సారథి జయశంకర్ భూపాలపల్లి జిల్లా సిగ్గిం శిరీష కళా బృందం ఆధ్వర్యంలో బుధవారం రోజున ప్రజా యుద్ధ నౌక గద్దర్ రెండవ వర్ధంతి సందర్భంగా కాటారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో గద్దర్ కు ఘన నివాళులు అర్పించారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రజల సమస్యల పైన అనేక పాటలు రాసి ప్రజల్ని చైతన్య పరిచిన గద్దర్ అన్న ఆశయాలను కొనసాగిస్తాం అంటూ నినాదాలు చేశారు.తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అనేక సంక్షేమ పథకాల పాటల ను ప్రజల వద్దకు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు చేర్చడంలో ముందు ఉంటారని ఈ సందర్భంగా తెలియజేశారు.కళాకారుల బృందం సభ్యులు గద్దర్ వ్రాసిన పాటలు పాడుతూ అంబేద్కర్ కూడలిలో ప్రజలను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళా బృందం సిగ్గిం శిరీష,కమ్మల ప్రవీణ్ కుమార్, జాడి సుమలత,పులి రాధిక,గద్దం నాగమణి,కాస్త స్వాతి,ఓనపాకల కుమార్,ఆత్మకూరు మహేందర్, చిలుముల మధుబాబు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కొత్తపల్లి జయశంకర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

కాటారం,ఆగస్టు 6 నవభూమి ప్రతినిధి:తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయ సాధనకు కృషి చేయాలని కాటారం తహసీల్దార్ నాగరాజు అన్నారు.బుధవారం రోజున కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా కాటారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నాగరాజు,రెవిన్యూ సిబ్బందితో కలిసి ఆచార్య జయశంకర్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటే లక్ష్యంగా అలుపెరుగని పోరాటం సాగించి ఆచార్య కొత్తపల్లి జయశంకర్ త్యాగం చిరస్మర ణీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నాగరాజు,రెవిన్యూ ఇన్ స్పెక్టర్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్

కాటారం ఎంపిడిఓ అడ్డూరి బాబు

ఘనంగా జయశంకర్ సార్ జయంతి వేడుకలు

కాటారం,ఆగస్టు 6 నవభూమి ప్రతినిధి:తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని కాటారం ఎంపిడిఓ అడ్డూరి బాబు అన్నారు. బుధవారం రోజున ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా కాటారం మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో సిబ్బందితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి,ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో ఆచార్య జయశంకర్ పాత్ర మరువ లేనిదని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం జయశంకర్ సార్ సేవలను గుర్తించి ఆయన పేరు మీద అగ్రికల్చరల్ యూనివర్సిటీ,జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఏర్పాటు చేసిందని పేర్కొన్నాడు.విద్యారంగంలో ప్రతి ఏటా జూన్ లో జరిగే బడి పండుగకు 'జయశంకర్ బడిబాట' అని నామకరణం చేశారని,ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన పేరు పెట్టడం అభినందనీయం అని అన్నారు.ఆగస్టు 6 న రాష్ట్ర వ్యాప్తంగా వారి జయంతి నిర్వహించు కోవడం మనందరి బాధ్యత అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ అడ్డూరి బాబు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

కాటారం,ఆగస్టు 6 నవభూమి ప్రతినిధి:జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని బిఎల్ఎం గార్డెన్ లో బుధవారం సంతోషం శ్రీనివాస్ రెడ్డి పుత్రిక సంయుక్త రెడ్డి – భానుతేజ రెడ్డి ల వివాహ వేడుకల్లో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మదూకర్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు జక్కు రాకేష్,కాటారం మండల బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి జోడు శ్రీనివాస్,మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు పూర వెంకటేశ్వర రావు,మండల లక్ష్మారెడ్డి,ఉప్పు సంతోష్,జక్కు శ్రావణ్ కుమార్,ముల్కల పల్లి శ్రీ లక్ష్మీ చౌదరి, వంగల రాజేందర్ చారి,చీమల వంశీ,కాటారపు రాజమౌళి,చకినాల రాజయ్య,నిడిగొండ చెన్నకేశవ, వావిల్ల సారయ్య తదితరులు పాల్గొన్నారు.

నవభూమి
www.navabhoomi.in
7
హైదరాబాద్
గురువారం
07, ఆగస్టు,2025

తెలంగాణ ఉద్యమానికే కాదు విద్యా సమానతకూ జయశంకర్ ఆశయాలు కీలకం

మహబూబాబాద్ టౌన్ ఆగస్టు 6 నవభూమి ప్రతినిధి: తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) మహబూబాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో జిల్లా కార్యదర్శి రాచకొండ ఉపేందర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాస్టి రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా బలాస్టి రమేష్ మాట్లాడుతూ, ప్రొఫెసర్ జయశంకర్ విద్యావేత్తగా, సామాజిక కార్యకర్తగా, తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్తగా, ఆజన్మ బ్రహ్మచారిగా తమ జీవితాన్ని అర్పించారని కొనియాడారు. 1952లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన జయశంకర్, నదీ జలాల అసమాన పంపిణీని ఉద్యమానికి ప్రధాన కారణంగా గుర్తించారని, గ్రామీణ స్థాయి నుంచి ఢిల్లీ, అమెరికా వరకు తెలంగాణ ఉద్యమాన్ని విస్తరించి, రాష్ట్ర సాధనలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించారని వివరించారు.ఎట్టికైనా, మట్టికైనా మనోడు ఉండాలంటే, చితి వెలిగించడానికి లేదా వ్యవసాయానికి మన ప్రజలే ఉండాలని జయశంకర్ ఆకాంక్షించారని బలాస్టి రమేష్ గుర్తు చేశారు. తెలంగాణలో సమసమాజ స్థాపన కోసం శాస్త్రీయ విలువలతో కూడిన కామన్ స్కూల్ విధానాన్ని ఏర్పాటు చేయడం జయశంకర్‌కు ఘనమైన నివాళి అని పేర్కొన్నారు. ఉపాధ్యాయులుగా వారి ఆశయాలను కొనసాగించే బాధ్యత తమపై ఉందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ పూర్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైస శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిలర్ సుంచు శ్రీశైలం, సీనియర్ నాయకులు చీకటి ఉపేందర్, బి. రాజు, అంజయ్య, జి. వెంకటేశ్వర్లు, మహబూబాబాద్, సిరోల్, కొత్తగూడ బాధ్యులు ఎస్. రామలింగారెడ్డి, సజ్జనం విద్యాసాగర్, తీగల రమేష్, సీనియర్ కార్యకర్తలు జిలకర శ్రీనివాస్, బి. మోహన్, సదయ్య తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

కాటారం,ఆగస్టు 6 నవభూమి ప్రతినిధి:కాటారం మండలం చింతకాని గ్రామానికి చెందిన వేల్పుల రామలక్ష్మి కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ బుధవారం రోజున బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి చింతకాని గ్రామానికి చెందిన వేల్పుల రామలక్ష్మి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.కుటుంబానికి అండగా ఉంటామని బరోసా కల్పించాడు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ వెంట జిల్లా యువజన నాయకుడు జక్కు రాకేష్,మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జోడు శ్రీనివాస్,మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు వూర వెంకటేశ్వరరావు,మందల లక్ష్మారెడ్డి,ఉప్పు సంతోష్,జక్కు శ్రావణ్ కుమార్, ముల్కల పల్లి శ్రీ లక్ష్మీ చౌదరి,వంగల రాజేందర్ చారి,చీమల వంశీ,కాటారపు రాజమౌళి,చకినాల రాజయ్య,నిడిగొండ చెన్నకేశవ,వావిల్ల సారయ్య తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర సాధనకు సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్

జనగామ నవభూమి ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాన్ని ధార బోసిన తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయ శంకర్ సార్ అని వరంగల్ఎంపి, డాక్టర్,కడియం. కావ్య కొనియాడారు.బుధవారం ఆయన జయంతిని పురస్కరించు కుని పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య ఘన నివాళులు అర్పించారు. జయశంకర్ సారు కృషిని, త్యాగాన్ని ఎంపీ స్మరించు కున్నారు. తెలంగాణ ఉద్యమ భావజాల వ్యాప్తికి జయశంకర్ సార్ చేసిన కృషి అనిర్వచనీయం అన్నారు. స్వరాష్ట్ర సాధనలో ఒక దిక్సూచిగా నిలిచిన వారి కీర్తి అజరామరమైనదన్నారు.అలాగే ప్రత్యేక రాష్ట్ర సాధనే ధ్యేయంగా జీవిత పర్యంతం గడిపిన జయశంకర్ సారును తెలంగాణ సమాజం సదా గుర్తుంచు కుంటుందన్నారు. జయశంకర్ ఉద్యమ స్ఫూర్తిని ప్రజా ప్రభుత్వం కొనసాగిస్తోందని, ఆయన ఆశయ సాధనకు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉంటుందని తెలిపారు.

కాటారం డివిజన్‌కు 722 వ్యవసాయ పనిముట్లు మంజూరు

కాటారం,ఆగస్టు 6 నవభూమి ప్రతినిధి:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు శుభవార్త తెలిపిందని మంథని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీమల సందీప్ ఒక ప్రకటనలో తెలియజేసారు.ఈ సందర్భంగా సందీప్ మాట్లాడుతూ మహాదేవపూర్ వ్యవసాయ శాఖ కాటారం సబ్ డివిజన్ కు సంబంధించి ఐదు మండలాలకు గాను 63 లక్షల తో వ్యవసాయ యాంత్రీకరణలో బాగంగా సబ్సిడీ పై 722 వ్యవసాయ పనిముట్లు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు.తెలంగాణ రాష్ట్రం గత ప్రభుత్వం ఏర్పాటైన నుండి 10 సంవత్సరాల లో రైతులకు సబ్సిడీ పై ఎటువంటి పనిముట్లు అందించలేదని,కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతులకు శుభవార్త తెలుపుతూ రైతులకు ఉపయోగపడే వ్యవసాయ పనిముట్లను సబ్సిడీ పై అందిస్తుందని అన్నారు.ఇందులో 484 స్ప్రేయర్లు,136 టైవాన్ స్ప్రేయర్లు,36 కల్టివేటర్లు,28 రోటవేటర్లు,6 సీడ్ కామ్ ఫెర్టిలైజర్ డ్రిల్స్,8 బ్రెష్ కట్టర్లు,8 పవర్ టిల్లర్లు,4 పవర్ విడర్లు,9 గడ్డి కట్టే మిషన్లు సబ్సిడీ పై పనిముట్లు మంజూరు అయ్యాయని అన్నారు.కావున రైతు సోదరులు కాటారం సబ్ డివిజన్ పరిధిలోని మీ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి పూర్తి వివరాలు తెలుసుకొని పనిముట్ల కొరకు దరఖాస్తు చేసు కోవాలని,ఇట్టి అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగ పరుచుకోవాలి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీటూరి మహేష్ గౌడ్,యూత్ కాంగ్రెస్ నాయకులు మేడిపల్లి కిరణ్,బానోతు రాజు నాయక్,సంపత్ రెడ్డి,మారగోని శ్రావణ్,ఎండి బషీర్ ఖాన్,పల్లె శంకర్ తదితరులు పాల్గొన్నారు.

తహసిల్దార్ కార్యాలయం తనిఖీ

మహాముత్తారం ఆగస్టు06 నవభూమి: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల తహసిల్దార్ కార్యాలయాన్ని అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్ మరియు కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ తనిఖీ చేశారు. కార్యాలయంలోని వివిధ రికార్డులను మరియు భూభారతి అనుబంధ అంశాలను మరియు అప్లికేషన్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ దండు శ్రీనివాస్ కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఏసీబీ అధికారులు రాజకీయ నాయకులపై దృష్టి పెట్టండి

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి లింగంగౌడ్

మిర్యాలగూడ నవభూమి ఆగస్టు 6:-అవినీతి నిరోధక శాఖ అధికారులు ఈ మధ్యన మెరుపు దాడులు చేస్తూ ప్రభుత్వ అధికారులు ఎవరైనా లంచాలు తీసుకుంటే వారిని పట్టుకుని వారిపై కేసులు నమోదు చేస్తున్నారనీ ఇది చాలా సంతోషించదగిన పరిణామమని. అలాగే రాజకీయ నాయకులపై కూడ ఒక కన్నేసి ఉంచాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఏసీబీ అధికారులకు విజ్ఞప్తి చేశారు. చిన్న చిన్న లంచాలు తీసుకునే అవినీతిపరులని అందులో బడుగు బలహీన వర్గాలను పట్టుకుంటున్నారని, లక్షలకు లక్షల రూపాయలు లంచాలు తినే రాజకీయ నాయకులపైన కూడా దృష్టి పెడితే వాళ్ల బండారం కూడ బయట పడుతుందన్నారు.

ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ గారికి నివాళి

నేరేడుచర్ల ఆగస్టు 06 నవభూమిప్రతినిధి:సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల పురపాలిక పరిధిలోని రామాపురం నందుగల ఎం జె పి టి బి సి బాలుర గురుకుల పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ 91వ జయంతి సందర్భంగా, వారి చిత్రపటానికి పూలతో ఘనమైన నివాళులు అర్పించారు.. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మల్లేపల్లి శ్రీనివాస్ గారు మాట్లాడుతూ జయశంకర్ ఆలోచనలు సిద్ధాంతాలతోనే తెలంగాణ రాష్ట్రం కల సాకారమైందని, వారి ఆశయ సాధనకు తెలంగాణ ప్రజానీకం నిరంతరం కృషి చేయాలని పేర్కొన్నారు.. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ తో పాటు ఏటీపీ నాగరాజు, డిప్యూటీ వార్డెన్ సోమయ్య , ఎన్సిసి సీటీవో గోపాలరావు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై చర్యలు తీసుకోవాలి

జనగామ నవభూమి ప్రతినిధి:సీజనల్ వ్యాధులపై చర్యలు తీసుకొని,పారిశుద్యంపై అధికారులు ప్రత్యేకదృష్టిపెట్టాలని జిల్లాఅధనపుకలెక్టర్ (స్థానిక సంస్థలు)పింకేష్ కుమార్ ఆదేశించారు.బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ మల్లికార్జున రావుతో కలసి జిల్లాలో సీజనల్ వ్యాధులపై అదనపు కలెక్టర్ సమీక్షించారు.సీజనల్ వ్యాధులపైఇంటింటిసర్వే కార్యక్రమాలు చేపట్టాలనిలోతట్టు ప్రాంతాలలో నీరు నిల్వ ఉండ కుండాచర్యలుతీసుకోవాలన్నారు. ప్రజలకు అంటువ్యాధులు వ్యాప్తి చెందుతాయని దోమల నిర్మూలన లక్ష్యంగా పనిచేయాలన్నారు.మున్సిపాలిటీలు, జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీలలో తప్పని సరిగా ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించాలన్నారు. ప్రధానంగా జనగామ,బచ్చన్నపేట, నర్మెట్ట,లింగాలఘన్పూర్ మండలాల్లోవిస్తృతంగాపర్యటించి డ్రైడే నిర్వహించాలన్నారు.గ్రామ పంచాయతీలోని పంచాయతీ కార్యదర్శి,ఆశావర్కర్లు,అంగన్వాడీ టీచర్లు ,ఏఎన్ఎంలు, ఎస్ ఎస్ జి మెంబర్లు, మల్టీపర్పస్ వర్కర్లు టీంగా ఏర్పడి ప్రతిఇంటిని సందర్శించాలన్నారు ఆఇంటిలోని పరిసరాల్లో నీటి తొట్లు పాత టైర్లు, కొబ్బరి బోండాలు, పూలకుండీలు ,ప్లాస్టిక్ బకెట్లు మొదలైన వాటిని పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఆన్నారు. నిల్వఉన్ననీళ్లలోదోమల లార్వా లేకుండా నీళ్లనుతొలగించా లన్నారు. పారిశుద్యం పై ప్రజలకు అవగాహనకల్పించాలనిచెప్పారు. గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు మండల ప్రత్యేక అధికారులు తప్పనిసరిగా గ్రామాలను సందర్శించిప్రత్యక్షంగా చూడాలన్నారు.ఈకార్యక్రమంలో వైద్యశాఖ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

మీనాజీపేట పాఠశాలలో జయశంకర్ సార్ జయంతి కార్యక్రమం

మహాముత్తారం ఆగస్టు06 నవభూమి: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం మీనాజీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సుమలత ఆధ్వర్యంలో తెలంగాణ సిద్ధాంతకర్త కొత్తపల్లి జయశంకర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. హెచ్ఎం సుమలత మాట్లాడుతూ.. జయశంకర్ సార్ తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం అనేక పోరాటాలు చేశాడని ఆయన మరణాంతరం తెలంగాణ రాష్ట్రం సిద్ధించడం జరిగిందన్నారు. అందుకే ఆయన జ్ఞాపకార్థంగా ఆయన జయంతిని నిర్వహించుకోవడం, స్మరించుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి కలెక్టర్ నివాళులు

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

జనగామ నవభూమి ప్రతినిధి: తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం కలెక్టరేట్లోనికాన్ఫెరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ముఖ్య అతిథులుగా పాల్గొని ఆచార్య చిత్ర పటానికి పూలమాలలతో ఘనంగానివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,తెలంగాణ ఉద్యమానికి జీవితాన్ని అంకితం చేసినఆచార్యకొత్తపల్లిజయశంకర్ సార్ అందరికి ఆదర్శప్రాయులని కొనియాడారు.ఈకార్యక్రమంలో స్పెషల్డిప్యూటీ కలెక్టర్ సుహాసిని బీసీవెల్ఫేర్జిల్లాఅధికారి,బి.రవీందర్ వివిధశాఖలకుచెందిన అధికారులు పాల్గొన్నారు

ప్రజలతో మమేకమైత. ప్రజా సమస్యలు పరిష్కరిస్తా

రామగిరి,ఆగస్టు 06 నవభూమి న్యూస్:కష్టసుఖాల్లో ప్రజలతో మమేకమై వారి బాగోగులు చూసుకోవడమే తమ లక్ష్యం అని రామగిరి మండలం ముస్త్యాల తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య నాగరాజు అన్నారు. ఈ మేరకు బుధవారం గ్రామంలోని బీసీ కాలనీలో బోరు మోటర్ పూర్తిగా కాలిపోవడంతో గ్రామస్తులు లావణ్య, నాగరాజు ను కాలిపోయిన మోటార్స్ స్థానంలో నూతన మోటారు కొనివ్వాలని కోరడంతో నూతన మోటర్ తీసుకువచ్చి బిగింప చేశారు. ఈ సందర్భంగా లావణ్య మాట్లాడుతూ ఏ రాత్రైనా పగలైనా విషయం తెలిస్తే వారిని ఆదుకునే బాధ్యత మాపై ఉందని అన్నారు. గ్రామ ప్రజలకు సేవ చేయడం మహా పుణ్యమని పేర్కొన్నారు. గ్రామంలో ఏదైనా సమస్య ఉన్నచో తమ దృష్టికి తీసుకురావాలని తాను రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లి గ్రామాభివృద్ధిలో భాగస్వామి నైతాలని పేర్కొన్నారు. మోటార్ బిగించి నీటి సమస్యను తీర్చిన రామగిరి లావణ్య, నాగరాజు లకు ఆ వాడ ప్రజలు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ప్రజలు పాల్గొన్నారు.

బాసం రాజు శెట్టి కుటుంబానికి పండగ నిలిచిన పదవ తరగతి స్నేహితులు

చేగుంట ఆగస్టు 7 నవభూమి:చేగుంట గ్రామానికి చెందిన లిభాసం రాజుశెట్టి అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న తన చిన్ననాటి స్నేహితులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తమవంతుగా రెండు లక్షల రూపాయల బ్యాంక్ బాండు పత్రాలను మరియు రెండు సంవత్సరాలకు సంబంధించిన హెల్త్ పాలసీ కి 29 వేల రూపాయలు, రాజు కూతురు చదువు కోసం 4,5తరగతి లకు ఫీజు పూర్తి బాధ్యత తీసుకుంటామని రాజు స్నేహితులు తెలిపారు. తన మధ్యలో ఉన్న రాజు అకాల మరణం తమను ఎంతో బాధ కలిగించిందని అతని కుటుంబానికి అండగా ఉండాలని ఉద్దేశంతో 1991-92 స్నేహితులందరం కలిసి తమ వంతు సహాయంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో లిఅయిత పరంజ్యోతిలి, దాసోజి కృష్ణ, గడ్డమీది సిద్ధిరాములు, చాకలి శంకర్, అయిత అరవింద్, చందా రమేష్, తడుపునూరి మహేష్, పాల వేణు, గందె ప్రశాంత్, ఏఎన్ఎం నాగమణి, కూన సంతోష్, కాచం పూర్ణచందర్, కిరాణం సిద్ధిరాములు, గీతాంజలి సిద్ధిరాములు, లుక్క సంతోష్, బిక్షపతి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పిఆర్‌టియు నేరేడుచర్ల మండల శాఖ నూతన ఆఫీసు ప్రారంభోత్సవం

నేరేడుచర్ల ఆగస్టు 06 నవభూమిప్రతినిధి:సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం పి ఆర్ టి యు నేరేడుచర్ల మండల శాఖ అధ్యక్షులు ఎడవెల్లి సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన ఈరోజు నూతన కార్యాలయం మరియు నూతన కంప్యూటర్ ప్రింటర్ ఆఫీస్ ఫర్నిచర్ ను నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు నేరేడుచర్ల కాంప్లెక్స్ హెడ్మాస్టర్ బట్టు మధు ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎడవెల్లి సత్యనారాయణ రెడ్డి బట్టు మధు పిఆర్టియు సీనియర్ నాయకులు చల్లా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ నేరేడుచర్ల మండలంలో పిఆర్టియు సంఘం ఉపాధ్యాయుల ఉత్తమ సర్వీస్ కొరకు నూతన కంప్యూటర్ ప్రింటర్లను ఆఫీసులో అందుబాటులో ఉంచి కంప్యూటర్లో నిష్ణాతులైన బి సత్యనారాయణ రెడ్డి పి శ్రీధర్ టీచర్ గుండ్రెడ్డి సైదిరెడ్డి గారి ఆధ్వర్యంలో ఈ ఫైలింగ్ మరియు ఐటి మరియు మెడికల్ బిల్లులు జిపిఎఫ్ పార్ట్ బిల్లులు అనేకంగా ఉపాధ్యాయులకు సంబంధించిన సర్వీస్ లో పిఆర్టియు సంఘం మేడ్చల్ మండలంలో అగ్రభాగాన ఉన్నదని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మాతంగి సైదులు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కట్టా శ్రీనివాస్ రెడ్డి కందిమల్ల సైదులు రాష్ట్ర ఉపాధ్యక్షులు రమావత్ దీప్లా నాయక్ రాష్ట్ర కార్యదర్శి దాసరి శ్రీనివాస్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు చందమల్ల వెంకన్న జిల్లా ఉపాధ్యక్షులు కీసర ప్రసాద్ జిల్లా కార్యదర్శి రావు సత్యనారాయణ పోలిశెట్టి శ్రీధర్ మండల అసోసియేట్ అధ్యక్షులు మూలగుండ్ల వెంకటరెడ్డి మండల కార్యదర్శి ధరావత్ నాగయ్య పి ఆర్ టి యు సీనియర్ నాయకులు పొన్నం రవి రావిరాల శ్రీనివాస్ జయప్రకాశ్ రెడ్డి మొదలగు వారు ఈ కార్యక్రమం పాల్గొన్నారు

ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

డిస్ట్రిక్ట్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ (డిపిఆర్ఓ) శ్రీనివాస్

వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతిరోజు ఉచిత అన్నదానం

భూపాలపల్లి,ఆగస్టు 6 నవభూమి ప్రతినిధి: ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత రెండు సంవత్సరాల నుండి భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని 100 పడగల ప్రభుత్వ ఆసుపత్రిలో జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి అద్వర్యంలో ప్రతిరోజు ఉచిత భోజనం అంద జేస్తున్నారు.అలాగే బుధవారం రోజున ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా జయశంకర్ ఫౌండేషన్ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో డిపిఆర్ఓ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని వారి చేతుల మీదుగా భోజనాన్ని హాస్పటల్ కు వచ్చిన వారికి వడ్డించారు.అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ జయశంకర్ ఫౌండేషన్ ద్వారా ప్రతిరోజు ఉచిత అన్నదానం చేయడం చాలా అభినందనీయమని, అలాగే ప్రతి రోజు ఇంతమందికి అన్నం పెట్టాలంటే చాలా ఇబ్బందులతో కూడుకున్నది కాబట్టి జయశంకర్ ఫౌండేషన్ సంస్థకు దాతలు ముందుకు వచ్చి నిధులు అందజేయాలని సూచించారు.అలాగే నా వంతు కూడా సహాయక సహకారాలు అందజేస్తానని తెలియజేశారు. అలాగే ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆర్డినేటర్ గుర్రం తిరుపతి,జయశంకర్ ఫౌండేషన్ ఇంచార్జి ఆకుల ప్రతాప్,తదితర సభ్యులు పాల్గొన్నారు.

ఎస్సిసీసీఎల్ కార్యకలాపాలపై లోక్‌సభలో గళమెత్తిన ఎంపి

వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

జనగామ నవభూమి ప్రతినిధి: సింగరేణి కంపెనీ కార్పొరేషన్ లిమిటెడ్ కార్యకలాపాలపై బుధవారం లోక్ సభలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్,కడియం. కావ్యగళమెత్తారు. లోక్‌సభలో సింగరేణి కంపెనీపై కీలక ప్రశ్నలు అడిగారు. వరంగల్ ప్రాంతానికి సింగరేణి ఇచ్చినఉద్యోగాలు,ఎస్సీఅభ్యర్థుల నియామకాలు భవిష్యత్తులో సింగరేణి విస్తరణ గురించి వివరాలు తెలియజేయాలంటూ కేంద్ర ప్రభుత్వాన్ని ఎంపీ కోరారు.ఈమేరకు వరంగల్ ఎంపీ ప్రశ్నకు కేంద్ర బొగ్గు,గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి సమాధానంఇచ్చారు. అందులో భాగంగా 2020 నుండి 2025 వరకు వరంగల్‌లో1,136 స్థానికులకు ఉద్యోగాలుఇచ్చినట్లు వివరించారు. ఈసందర్భంగా ఎంపీ డా.కడియం.కావ్య మాట్లాడుతూ, సింగరేణి కారణంగా స్థానికులకు ఉద్యోగ అవకాశాలతో పాటు ఎస్సీ అభ్యర్థులకు న్యాయం జరగాలని అన్నారు.సింగరేణి ఉద్యోగ నియామకాల్లో పారదర్శకతగా ఉండాలని స్పష్టంచేసారు.అలాగే వరంగల్‌లో సింగరేణి విస్తరణ జరగితే యువతకు మరిన్ని ఉద్యోగాలు వస్తాయని, జిల్లా అభివృద్ధి వేగవంతమవుతుందని ఎంపీ అభిప్రాయపడ్డారు.సింగరేణి కంపెనీ విస్తరణకు వెంటనే కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సందర్భంగా ఎంపీ డా.కడియం కావ్య కోరారు.

ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

మహాముత్తారం ఆగస్టు06 నవభూమి: మహాముత్తారం మండలం యామనపల్లి, కొర్లకుంట గ్రామ పంచాయితీలలోని అంగన్వాడీ కేంద్రాలలో సిడిపిఓ రాధిక మరియు సూపర్వైజర్ నాగరాణి ఆదేశాల మేరకు తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. పిల్లలకు తల్లిపాలు అమృతం అని పుట్టిన వెంటనే పిల్లలకు పాలు పట్టించాలన్నారు. యామనపల్లి అంగన్వాడి కేంద్రంలో గర్భిణీలకు శ్రీమంతం మరియు విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు. కొర్లకుంట గ్రామపంచాయతీలోని అంగన్వాడీ కేంద్రంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ముర్రుపాల ప్రాముఖ్యత పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని గర్భిణీలకు, బాలింతలకు అంగన్వాడీ టీచర్లు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రత్నం భద్రమ్మ, కుమ్మరి భాగ్య, జాడి రాజేశ్వరి, జే. రాజేశ్వరి, బెల్లంకొండ భీమక్క, టి. ధర్మక్క, డాక్టర్ ప్రేమలత, డాక్టర్ రాజకుమారి, ఏఎన్ఎం రజిత, ఏఎన్ఎం మంజుల, ఆశ వర్కర్లు రజిత, వెంకటమ్మ, శైలజ, సరిత మరియు గర్భిణీలు, కిశోర బాలికలు, బాలింతలు, విద్యార్థులు పాల్గొన్నారు.





నవభూమి
www.navabhoomi.in
8
హైదరాబాద్
గురువారం
07, ఆగస్టు,2025

వికలాంగుల సింహ గర్జనను విజయవంతం చేయాలి

మహదేవపూర్, ఆగస్ట్ 06, నవభూమి: మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ ఆవరణంలో వికలాంగులఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘం ఆధ్వర్యంలో వికలాంగుల సింహగర్జన విజయవంతం చేయడానికి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అథిదిగా పాల్గొన్న వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మండలంలోని వికలాంగులు అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని వికలాంగులకు ఆరు వేలు రూపాయలు, వితంతువులు వృద్ధులు ఒంటరి మహిళలు చేనేత బీడీ కార్మికులు, గౌడ్ అన్నలకు 4000 రూపాయలు పించని ఇవ్వాలని డిమాండ్ చేశారు. మందకృష్ణ వికలాంగుల సింహ గర్జన ఆగస్టు 13వ తేదీన లక్షలాది వికలాంగులతో భారీ బహిరంగ సభ పెడుతున్న సందర్భంగా మండల కేంద్రంలోని వికలాంగులు అత్యధిక సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల జిల్లా అధ్యక్షులు మాచర్ల వంశీకృష్ణ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వికలాంగుల సమస్యలు పరిష్కారానికి హైదరాబాదును చుట్టు ముట్టాలని మన హక్కులను సాధించుకునే వరకు ఎమ్మార్పీఎస్ మనకు అండగా ఉంటుందని ఈ తరుణంలో వికలాంగులు అత్యధిక సంఖ్యలో పాల్గొని ఆగస్టు 13 న వికలాంగుల సింహ గర్జన విజయవంతం చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా ఇన్చార్జ్ లు దుమ్ము వెంకటేశ్వర్లు, రుద్రారపు రామచంద్రం, జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు మాచర్ల వంశీకృష్ణ గౌడ్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్, వికలాంగుల మండల అధ్యక్షులు వీరగంటి సమ్మయ్య, ప్రధాన కార్యదర్శి కన్నబోయిన కొమురక్క, వికలాంగుల టౌన్ ప్రెసిడెంట్ మీర్జా ముస్తాక్, అధ్యక్షులు అంజలి ఎమ్మార్పీఎస్ యూత్ అధ్యక్షులు మంథని రవితేజ, టౌన్ ప్రెసిడెంట్ చింతకుంట సదానందం, ప్రధాన కార్యదర్శి లింగాల సుశాంత్ తదితరులు పాల్గొన్నారు

స్నేహితునికి ఆర్థిక సహాయం అందజేత

కాటారం,ఆగస్టు 6 నవభూమి ప్రతినిధి:కాటారం మండలం ధన్వాడ గ్రామానికి చెందిన వీరగోని కిరణ్ గౌడ్ గత పది రోజుల క్రితం యాక్సిడెంట్ అవడం వల్ల హైదరాబాద్ కిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు.వారికి ఆర్థికంగా ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం తోటి స్నేహితులు మరియు పెద్దలు ఆర్థిక సహాయం క్రింద 1,30,000/- రూపాయలు జమ చేసి బుధవారం రోజు హైదరాబాద్ హాస్పిటల్ కు వెళ్లి కిరణ్ గౌడ్ ను పరామర్శించి,ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా వీరగోని కిరణ్ గౌడ్ కుటుంబసభ్యులు ఆర్థిక సహాయం అందజేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.

క్రైస్తవం వీడి హిందూయిజంలో చేరిక

మహాముత్తారం ఆగష్టు06 నవభూమి: మహాముత్తారం మండల కేంద్రానికి చెందిన కోడూరు భీమయ్య కుటుంబం దాదాపు 15 సంవత్సరాలు క్రైస్తవ మతంలో కొనసాగారు. హిందూ కుటుంబంలో పుట్టి హిందూ దేవుళ్లను వదులుకోలేక ఆ కుటుంబం తిరిగి హిందూమతంలోకి చేరింది. బుధవారం మండల కేంద్రానికి చెందిన కొంతమంది హిందూ మత యువకులు వారికి ఆంజనేయస్వామి ఫోటో బహూకరిస్తూ సాధర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ.. ప్రజల అమాయకత్వాన్ని అనారోగ్యాన్ని ఆచూకీ తీసుకొని కొంతమంది క్రైస్తవాన్ని వ్యాప్తి చేయాలని చూస్తున్నారని ఎవరు కూడా అలాంటి మాయమాటలకు లొంగకుండా అందరూ హిందూ మతాన్ని కాపాడుకోవాలని తెలియజేశారు. కోడూరి భీమయ్య హిందూ మతాన్ని వదిలి క్రైస్తవంలో చేరి అష్ట కష్టాలు పడ్డాడని అందుకే ఎవరు కూడా హిందూ మతాన్ని వదిలిపెట్టకుండా స్వమత అభిమానాన్ని పాటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హిందూ ధర్మ యువకులు మారగోని రాజేష్, కోడూరి సతీష్(కిక్), ఏలేశ్వరం గోపి, వేముల వెంకటేష్, శివానంద చారి తదితరులు పాల్గొన్నారు.

దర్దేపల్లి బోనాల జాతరలో పాల్గొని బోనమెత్తిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

బీఆర్ఎస్ నేత మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

పాలకుర్తి నవభూమి ఆగస్టు 06:జనగామ జిల్లా పాలకుర్తి మండలం దర్ధపల్లి గ్రామంలో దండెమ్మ తల్లి బోనాల సందర్భంగా దండెమ్మ తల్లి దేవాలయంలో బీఆర్ఎస్ నేత మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు బుధవారం పాల్గొని,బోనం ఎత్తి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షులు పసునూరి నవీన్ కుమార్,మాజీ జెడ్పిటిసి పుస్కూరి శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ నల్లా నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుమ్మల్లపల్లి అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు

ముర్రుపాల ప్రాముఖ్యతపై అవగాహన కలిగి ఉండాలి

అంగన్వాడి టీచర్ లు కృష్ణవేణి,పుష్పలత

కాటారం,ఆగస్టు 6 నవభూమి ప్రతినిధి:జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం గుమ్మల్లపల్లి గ్రామంలోని అంగన్వాడి సెంటర్ లో మహాదేవపూర్ సిడిపిఓ ఆర్.రాధిక రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం రోజున తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ లు మాట్లాడుతూ ముర్రుపాల ప్రాముఖ్యత పట్ల ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు.ముర్రుపాల ప్రాముఖ్యత గురించి తల్లులకు,గర్భిణులకు అవగాహన కల్పించారు.బిడ్డ పుట్టగానే ముర్రుపాలు త్రాగించాలని,ముర్రుపాలలో వ్యాధి నిరోధక శక్తి ఉంటుందని,ఆది బిడ్డకు భవిష్యత్ లో రోగాల బారిన పడకుండా కాపాడుతుందని తెలియ జేసారు.పుట్టిన రోజు నుండి ఆరు నెలల వరకు బిడ్డకు తల్లి పాలు మాత్రమే త్రాగించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సతీష్ కుమార్,పరమేశ్వర్ ఆశా కార్యకర్తలు,ఆయాలు రమ్య,బతుకమ్మ,తల్లులు, గర్భిణీలు,బాలంతలు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



పోచంపల్లిలో వర్ష బీభత్సం

ముక్తాపూర్‌లోని ప్రాథమిక పాఠశాలలో చేరిన వరద నీరు

భీమనపల్లి ,కనుముక్కల గ్రామాల మధ్య రోడ్డుపైచేరిన వరద నీరు

భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఆగస్టు 06: మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షాలతో అస్తవ్యస్తంగా మారింది. కాగా మండలంలోని జలాల్పురం మెహర్ నగర్ గ్రామాల మధ్య చిన్నేరు పూర్తిగా పొంగి ప్రవహించడంతో ఉదయం రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో వర్ష వరద ఉధృతి తాటికి కొట్టుకొచ్చిన ఆకుతో పూర్తిగా బ్రిడ్జిపై ఉండడంతో స్థానిక నాయకులు జెసిపిలతో వాటిని తొలగించడంతో రాకపోకలు మొదలయ్యాయి. కాగా పురపాలక కేంద్రంలోని ముక్తాపూర్ లో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ల గదిలలో వరద నీరు ప్రవహించి పూర్తిగా గదులు నిండిపోయాయి. కాగా దంతూరు, శివ రెడ్డి గూడెం గ్రామాల మధ్యలోనే చిన్నేరు పొంగి ప్రవహించడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడగా. భీమనపల్లి కనుముక్కల గ్రామాల మధ్య వరద నీరు ప్రవాహంతో రాకపోకలు పూర్తిగా అంతరాయం ఏర్పడింది.మండలంలోని అన్ని చెరువులు పూర్తిస్థాయిలో నిండి నిండుకుండలా మారాయి ,కాగా మంగళవారం రాత్రి కురిసిన వర్షంతో 88.6 వర్షపాతం నమోదయిందని ఏ ఎస్ ఓ శ్రావణి తెలిపారు.

జయశంకర్‌కు నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు

మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 6:- మిర్యాలగూడ పట్టణం ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందున్న ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా బుధవారం ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించిన కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డినివాళులర్పించి మాట్లాడుతూ సమైక్య రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్ని తన రచనలతో ఎండబెట్టి, తెలంగాణ భావజాల వ్యాప్తి కోసం దశాబ్దాల తరబడి కృషి చేసి,స్వరాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా వారికి ఘన నివాళర్పించారు.కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి నాగునాయక్, ఉబ్బపల్లి కాశయ్య, పాతురి శరత్, మాజీ కౌన్సిలర్లు కొమ్ము శ్రీనివాస్, ఎల్.రవినాయక్, కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

జంతర్ మంతర్ బిసి రిజర్వేషన్ ధర్నాలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎమ్మెల్సీ శంకర్

మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 6:- ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు కేంద్రం ఆమోదించాలని కోరుతూ బుధవారం ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్ లు, రాష్ట్ర జిల్లా నాయకులు నిర్వహిస్తున్న మహాధర్నా కార్యక్రమంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బి ఎల్ ఆర్, ఎమ్మెల్సీ కె. శంకర్ నాయక్, ఉమ్మడి నల్గొండ జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పలువురు నాయకులు పాల్గొన్నారు. రాహుల్ గాంధీ చిత్రపటాన్ని, 42శాతం బిసి రిజర్వేషన్ ప్లే కార్డు ప్రదర్శించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్.

సీతారాంపురంలో తల్లిపాల వారోత్సవాలు

మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 6:- తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మిర్యాలగూడ ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలోని సీతారాంపురం సెక్టార్ సీతారాంపురం 2-2లో సిడిపిఓ మమత ఆదేశాలతో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. సూపర్వైజర్ సిహెచ్ పద్మ, లీలా కుమారి గారు మాట్లాడుతూ గర్భిణీ ప్రసవించిన తర్వాత వచ్చే ముర్రుపాలను బిడ్డకు గంటల్లోపు పట్టాలన్నారు. గృహ సందర్శనలో ఆరు నెలల నిండిన తర్వాత బిడ్డకు తల్లిపాలు కొనసాగిస్తూ అనుబంధ ఆహారం మొదలు పెట్టాలని వివరించారు. ఆపై పిల్లలకు హైజినిక్ గురించి వివరిస్తూ హ్యాండ్ వాష్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ రమాదేవి, మీరాజ్ సుల్తానా, ఆయా పూర్ణిమ, ఏఎన్ఎం శోభారాణి ఆశ వర్కర్ ప్రవీణ, అమృత లక్ష్మి, గర్భిణీ స్త్రీలు బాలింతలు పిల్లలు తల్లులు పాల్గొన్నారు

విద్యుత్ సరఫరాలో అంతరాయం

మహదేవపూర్, ఆగస్ట్ 06, నవభూమి: మండలంలో పలు ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు.మహాదేవపూర్, కాళేశ్వరం, సూరారం, పెద్దంపేట సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో గురువారం రోజున 33 కేవి లైను మరమ్మత్తుల దృష్ట్యా ఉదయం 9:00 నుండి మధ్యాహ్నం12:00. వరకు విద్యుత్ అంతరాయం జరుగుతుందని తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించగలరని కోరారు

ప్రమాద బీమా చెక్కు అందచేత

మంచిర్యాల జిల్లా ప్రతినిధి-నవభూమి గాయత్రి బ్యాంక్ మంచిర్యాల శాఖ ఖాతాదారులైన దాసరి అంజన్న ప్రమాదవశాత్తు ఇటీవల మరణించారు. మృతునికి గాయత్రి నిర్మయ సేవింగ్ ఖాతాపై ప్రమాద భీమా సౌకర్యం ద్వారా బుధవారం దాసరి అంజన్న భార్య రజితకు లక్ష రూపాయల ప్రమాద భీమా చెక్కును మంచిర్యాల తహసిల్దార్ రఫతుల్లా హుస్సేన్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ కోలేటి ప్రవీణ్,సీనియర్ ఆఫీసర్ మలోతు రాజు, జూనియర్ ఆఫీసర్ రేగటి రమేష్,ఎస్ రాజు పాల్గొన్నారు.

ఘనంగా ప్రొ. జయశంకర్ జయంతి వేడుకలు

రామకృష్ణాపూర్-నవభూమి: తెలంగాణ సిద్ధాంత కర్త ప్రో" జయశంకర్ జయంతి వేడుకలను బుధవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.స్థానిక జయశంకర్ చౌరస్తాలోని ఆయన విగ్రహానికి బిఆర్ఎస్ చెన్నూరు నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ రాజా రమేష్ పూలమాలవేసి నివాళులు అర్పించారు.అనంతరం రాజా రమేష్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమాన్ని గల్లీ నుంచి ఢిల్లీదాకా,ఢిల్లీ నుంచి అమెరికా దాకా వ్యాప్తిచేయడంలో ఆయన పాత్ర మరవలేనిదని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, సీనియర్ నాయకులు రామిడి కుమార్,బిఆర్ఎస్ మాజీ కౌన్సిలర్లు పోగుల మల్లయ్య,రేవెల్లి ఓదెలు, జిలకర మహేష్,యువ నాయకులు గడ్డం రాజు,జక్కనబోయిన కుమార్, మూర్తి,అర్నె సతీష్,పైతార్ ఓదేలు,మీనయ్య,కొండ కుమార్, పిల్లి సతీష్, కలువల సతీష్,యువ నాయకులు రామిడి లక్ష్మీ కాంత్,చంద్ర కిరణ్, గోనె రాజేందర్, మని,శివ, కురుమ దినేష్, రాజేందర్,శ్రీకాంత్, పులి వెంకటేష్,మాజీ కో-ఆప్షన్ సభ్యురాలు రజియా,మహిళా నాయకురాల్లు పూరెల్లి రాజేశ్వరి, జలంపల్లి స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్‌కు నివాళులర్పించిన జిల్లా అదనపు కలెక్టర్ అమిత్

మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 6:-తెలంగాణా ఉద్యమ స్ఫూర్తిప్రదాత ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా బుధవారం మిర్యాలగూడ సబ్ కలెక్టరేట్ లో అయన చిత్రపటానికి జిల్లా అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్, డిఎఓ శ్రీనివాస్ శర్మ, ఎస్ఏ అబ్బాస్, జెఎ ఎండి. జమాల్, జర్నలిస్టులు ఖాజా హామీదుద్దీన్, ఎండి.అస్లాం, జి. వెంకన్న, జి.మహేష్, మంద సైదులు, మనోజ్ నివాళులు అర్పించారు. అదేవిధంగా మునిసిపల్ కార్యాలయంలో కమీషనర్ జి.శ్రీనివాస్, డిఇఇ వెంకన్న, మేనేజర్, ఆర్ఓ జి.జ్ఞానేశ్వరి, కెఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రధానాచార్యులు మల్లిరెడ్డి భీమార్జునరెడ్డి, కళాశాల ఐక్యూఏసి సమన్వయకర్త నాగరాజు, అధ్యాపకులు శివకృష్ణ, వెంకటరమణ, నరేశ్, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు జయశంకర్ కు ఘనంగా నివాళులర్పించారు.

మంగళపల్లి శ్రీహరికి ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ అవార్డు

భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఆగస్టు 06:భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రానికి చెందిన చేనేత కార్మికుడు మంగళపల్లి శ్రీహరికి 2025 చేనేత దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేనేత కార్మికులకు అందించనున్న ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ అవార్డుకు ఆయన ఎంపికయ్యారు. ఈ సందర్భంగా శ్రీహరి మాట్లాడుతూ డిజైనింగ్ సెక్షన్లో అవార్డుకు ఎంపికయ్యారని ఆయన తెలిపారు, 232 కోయలతో చిటికాసుతో ప్రకృతి పక్షుల నేపథ్యంలో రూపొందించిన డిజైన్ కి ఆయనకు అవార్డు వచ్చిందని ఆయన తెలిపారు. గురువారం హైదరాబాదులోని పీపుల్ ప్లాజాలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన చేనేత దినోత్సవం లో చేనేత మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా అవార్డు అందజేయను ఆయన తెలిపారు.

ఢిల్లీ జంతర్ మంతర్ ధర్నాలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

మహాముత్తారం ఆగష్టు06 నవభూమి: తెలంగాణ రాష్ట్ర ఐటీ,పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రకటించాలని పార్లమెంట్లో చట్టబద్ధత కల్పించాలని ఢిల్లీలో జరిగిన జంతర్ మంతర్ ధర్నాలో మహాముత్తారం మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం డైరెక్టర్ ముక్కెర రాజమల్లు గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అట్టెం రమేష్, వివిధ మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

దర్దేపల్లి గ్రామంలో బోనాల జాతరలో పాల్గొన్న ఝాన్సీరెడ్డి

టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్,నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి

పాలకుర్తి నవభూమి ఆగస్టు 06: జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని దర్దేపల్లి గ్రామంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన బోనాల పండుగలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి బుధవారం పాల్గొని అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు.గ్రామస్తులు, మహిళలు, యువత పెద్దఎత్తున పాల్గొన్న ఈ కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు. బోనాల పండుగ తెలంగాణ రాష్ట్రం యొక్క ఆరాధనా సంప్రదాయానికి ప్రతీకగా నిలుస్తుందని,ఇలాంటి పండుగలు సాంప్రదాయాలను కొత్త తరాలకు పరిచయం చేస్తాయనే విషయాన్ని ఈ సందర్భంగా ఝాన్సి రాజేందర్ రెడ్డి తెలిపారు.మహిళల భక్తి శ్రద్ధకు, సమాజంలో వారి పాత్రకు బోనాల పండుగ ప్రతిరూపమని టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీరెడ్డి అన్నారు.ఈ సందర్భంగా డప్పు సప్పులతో గ్రామమంతా మార్మోగింది.కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరినీ స్వయంగా కలిసి అభినందించిన ఝాన్సి రాజేందర్ రెడ్డిని గ్రామస్థులు ఘనంగా స్వాగతించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గిరగాని కుమార స్వామి, మండల కాంగ్రెస్ నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు, యువజన నాయకులు, గ్రామ పెద్దలు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

నీటి సమస్య తీర్చాలని మహిళల నిరసన

కాటారం,ఆగస్టు 6 నవభూమి ప్రతినిధి:కాటారం మండలం

రేగులగూడెం గ్రామానికి చెందిన మహిళలు నీటి సమస్య తీర్చాలని కోరుతూ బుధవారం రోజున కాళీ బిందెలతో గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.గత నెల రోజులుగా నల్ల నీరు మురుకులుగా వస్తున్నాయని,పలుమార్లు అధికారులకు తెలిపినప్పటికి ఎవరూ పట్టించు కోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి మాకు నీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

బీసీ రిజర్వేషన్ ఛలో ఢిల్లీ ధర్నా విజయవంతం

జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీచైర్మన్,.శివరాజ్ యాదవ్

జనగామ నవభూమి ప్రతినిధి: బీసీ రిజర్వేషన్ 42శాతం కేంద్రప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ చలో ఢిల్లీలో నిర్వహించిన ధర్నా విజయవంతమయిందని జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్,బసుక.శివరాజ్ యాదవ్ తెలిపారు. ఛలో ఢిల్లీ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్పార్టీ నాయకులు,నియోజకవర్గ నాయకులు ముఖ్య నేతలు ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద జరిగిన ధర్నా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగిందన్నారు. ఈసందర్భంగా కాంగ్రెస్ ముఖ్య నాయకులు పలు సూచనలు పార్టీభవిష్యత్ గురించి మాట్లాడుతూ,బీసీలకు 42శాతం రిజర్వేషన్ కోసం కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే పోరాడుతుందని బీసీ రిజర్వేషన్ అమలు చేయడం జరుగుతుందన్నారు.ఈకార్య క్రమంలో ఎన్ఎస్యూఐ ఉమ్మడి వరంగల్ మాజీ జిల్లా అధ్యక్షులు జక్కులవేణుమాధవ్,జిల్లాజనరల్ సెక్రటరీఅలేటి.సిద్ధిరాములు,నర్మెట్ట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజబోయిన లక్ష్మీ నారాయణ,చేర్యాలపట్టణకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్, నాయకులు తోట సత్యం,మంత్రి శ్రీశైలం,ఎదునూరి రవీందర్, జ్యోతి భాస్కర్,మాజీ ఎంపీటీసీ జల్తారు సంపత్,మాజీ సర్పంచ్ వేముల వెంకటేష్,తోట.హేమలత,చిక్కుడు వెంకటేష్,తాటికొండ సదానందం, కరుణాకర్, నాని, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవభూమి
www.navabhoomi.in
8
హైదరాబాద్
గురువారం
07, ఆగస్టు,2025

సీఎం పాడేరు పర్యటన ఖరారు

పాడేరు-నవభూమి: ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాడేరు మండల పర్యటన దాదాపుగా ఖరారైంది. అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఆయన గిరిజన ప్రాంతంలో పర్యటించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా సీఎం ఈ నెల 9న పాడేరు మండలం వంజంగి గ్రామానికి ఆనుకుని ఉన్న కాఫీ తోటల్లో పలువురు గిరిజన రైతులతో ముచ్చటిస్తారు. అనంతరం లగిశపల్లి, ఉగ్గంగొయ్యి గ్రామాలకు సమీపంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో గిరిజనులను ఉద్దేశించి మాట్లాడతారు. సీఎం పాడేరు పర్యటన నేపథ్యంలో అధికారులు చేపడుతున్న ఏర్పాట్లను పరిశీలించేందుకు సీఎం పర్యటన సమన్వయకర్త పెందుర్తి వెంకటేశ్ బుధవారం ఇక్కడికి వచ్చారు.
పాడేరు మండలం లగిశపల్లి పంచాయతీ వంజంగి గ్రామానికి చేరువగా ఉన్న కాఫీ తోటలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సందర్శించనున్న నేపథ్యంలో ఆయన పర్యటనకు సంబంధించి సమన్వయకర్త పెందుర్తి వెంకటేశ్ బుధవారం అధికారులకు దిశానిర్దేశం చేశారు. లగిశపల్లి గ్రామ సమీపంలో హెలీప్యాడ్ నిర్మించాలని, అక్కడి నుంచి ప్రత్యేక వాహనంలో సీఎం వంజంగిలోని కాఫీ తోటలుండే ప్రాంతాన్ని సందర్శిస్తారన్నారు. అలాగే ఆయా ప్రదేశాలను ఆయన కలెక్టర్ దినేశ్‌కుమార్, ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు. తరువాత గిరిజనులతో బహిరంగ సభ ఏర్పాటుకు గుర్తించిన స్థలాన్ని పరిశీలించి, సభకు వచ్చే జనాలకు, అతిథుల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా పక్కాగా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆయన సూచించారు. అలాగే అదే మార్గంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ఎదురుగా ప్రదేశంలో కూటమి నేతలు, కార్యకర్తలతో సీఎం భేటీ కానున్నారని నేతలు తెలిపారు. హెలీప్యాడ్ నుంచి వంజంగి గ్రామానికి వెళ్లే మార్గాన్ని రెండు రోజుల్లో మెరుగుపరచడంతోపాటు మరో రెండు రోజుల్లో మొత్తం పనులు పూర్తి చేసేందుకు అధికార యంత్రాంగం కసరత్తు చేస్తున్నది.

పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల నందు ప్రొఫెసర్ జయశంకర్ 90వ జయంతి

నేరేడుచర్ల ఆగస్టు 06 ప్రతినిధి:సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల నందు "తెలంగాణ సిద్ధాంతకర్త"ప్రొఫెసర్ జయశంకర్ 90 వ జయంతి మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ప్రధానోపాధ్యాయులు బట్టు మధు ఉపాధ్యాయులు విద్యార్థులు కొత్తపల్లి జయశంకర్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగానివాళులర్పించారు ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ తెలంగాణ సాధనకోసం జీవితాన్ని త్యాగం చేసిన మహానీయుడు కొత్తపల్లి జయశంకర్ సార్ అని కొనియాడారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి వీరబాబు ఎన్ సైదులు రషీద్ ఖాన్ జానకిరాములు శౌరి వెంకటేశ్వరరావు అన్నపూర్ణ నరసింహ రావు నాగమణి హఫ్రూన్ ఎన్ వి భానుమతి జానయ్య కొనతం వెంకటరెడ్డి యాదగిరి రామ్మూర్తి శ్రీనివాస్ రెడ్డి శ్రీనివాసరావు లాల్ సాహెబ్ సరస్వతి వినోద్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

సోమారం గ్రామములోతల్లి పాల వారోత్సవం

నేరేడుచర్ల ఆగస్టు 06 ప్రతినిధి:సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం సోమారం గ్రామములో అంగన్వాడి కేంద్రం 1%ర్% లో తల్లి పాల వారోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించి నారు ఈ కార్యక్రమానికి తల్లులు పిల్లలు ఆశ వర్కర్లు గ్రామ పెద్దలు పాల్గొన్నారు తల్లిపాలు బిడ్డకు ఎంతో మేలు చేస్తాయని ఆరు నెలలు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని చెప్పినారు ఇట్టి కార్యక్రమానికి %ూచీవీ ఎ%. సాక్షి జయమ్మ వర్కర్స్ అనూష, కళావతి, అంగన్వాడీ టీచర్స్ ఐశ్వర్య, కళావతి సంధ్య పాల్గొన్నారు.

ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు

నేరేడుచర్ల ఆగస్టు 06 ప్రతినిధి:సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం నేరేడుచర్ల లో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయక కార్యదర్శి కొమర్రాజు వెంకట్ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ గారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించినారు ఇట్టి కార్యక్రమం కు నేరేడుచర్ల బీసీ జేఏసీ కన్వీనర్ బొడ్డుపల్లి సుందరయ్య గారు, మాజీ సర్పంచ్ ఆకారపు వెంకటేశ్వర్లు గారు ముఖ్య అతిథులుగా పాల్గొని జయశంకర్ గారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి వారు మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంతకర్తగా పేరుపొందిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం అంకంపేట గ్రామంలో జన్మించి , తెలుగు ఉర్దూ హిందీ ఇంగ్లీష్ ప్రావీణ్యం ఉన్న జయశంకర్ సార్ తెలంగాణ ఉద్యమానికే తన జీవితాన్ని అంకితం చేసి ఆ జన్మ బ్రహ్మచారిగా జీవించారని ఆర్థిక శాస్త్రంలో పీహెచ్డీ పట్టా పొంది తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పాటులో తెలంగాణ ఏర్పాటులో విన్నుముకంగా నిలిచిన జయశంకర్ సార్ యువతకు ఎంతో ఆదర్శమని తెలంగాణ ప్రజల కోసం జయశంకర్ సార్ కన్నా కలలను పార్టీలకతీతంగా వారి ఆశయాలు సాధించాలని వారు అన్నారు ఇట్టి కార్యక్రమంలోసీలోజు సురేంద్ర చారి, వజ్రాల లింగా చారి, కటకం సత్యనారాయణ చారి, కటకం వెంకన్న చారి, భాస్కరాచారి, లక్ష్మయ్య చారి, శివ, సైదాచారి, శివ కృష్ణ తదితరులు పాల్గొన్నారు

జాతీయ నులిపురుగుల దినోత్సవం గురించి మండల టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం

గరిడేపల్లి నవభూమి: గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల దినోత్సవం గురించి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ వి నరేష్ గారు మాట్లాడుతూ పిల్లల్లో నులిపురుగుల నివారించుటగాను 11.08.2025 రోజున ఆల్బెండజోల్ టాబ్లెట్స్ ఇవ్వడం జరుగుతుంది అన్నారు. ముఖ్యంగా ఒకటి నుంచి రెండు సంవత్సరాల లోపు పిల్లలకు ఆల్బెండజోల్ ఆఫ్ టాబ్లెట్ 200 ఎంజి ఇవ్వాలన్నారు .మరియు 2 నుండి 19 సంవత్సరాల పిల్లలకు ఆల్బెండజోల్ ఒక టాబ్లెట్ 400 ఇవ్వాలన్నారు. వీరందరికీ మధ్యాహ్న భోజన అనంతరం టాబ్లెట్లు ఇవ్వడం జరుగుతుందన్నారు .ముందు రోజు వేసుకుని పిల్లలకు తేదీ 18 .08.2025 రోజున టాబ్లెట్స్ వేయడం జరుగుతుందన్నారు. ఈ మాత్రలను అంగన్వాడి సెంటర్లలో మరియు ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్లలో లోని విద్యార్థులందరికీ ఇవ్వడం జరుగుతుందన్నారు . ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సరోజ ఎంఈఓ చత్రూ నాయక్ డిప్యూటీ తాసిల్దార్ ప్రవంతి హెల్త్ సూపర్వైజర్ అంజయ్య గౌడ్ ఏపిఎం సురేష్ ,ఐసిడిఎస్ సూపర్వైజర్ రేవతి తదితరులు పాల్గొన్నారు.

గోడ పోస్టర్ ఆవిష్కరణ విప్లవ వీరుడు
సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వారోత్సవాలకు

నేరేడుచర్ల ఆగస్టు 06 నవభూమిప్రతినిధి:సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం నేరేడుచర్ల తాసిల్దార్ సురగి సైదులు గౌడ్ చేతుల మీదుగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి గోడ పోస్టర్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఎమ్మార్వో సురగి సైదులు గౌడ్ ని ముఖ్యఅతిథి గా ఆహ్వానించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జై గౌడ్ సంఘం జాతీయ ఉప అధ్యక్షులు నారగోని శంకర్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వారోత్సవాలను విజయవంతం చేయాలని కోరుతూ గోడ పోస్టర్ని ఆవిష్కరించిన సందర్భంగా మాట్లాడుతూ కళ్ళు గీస్తే ఏమొస్తుంది కొడితే గోల్కొండ కిల్లాని కొట్టాల నే లక్ష్యంతో కేవలం 12 మంది సైన్యంతో మొదలుపెట్టి 12వేల సైన్యాన్ని తయారు చేసుకొని మొగులు సామ్రాజ్యాన్ని అష్టగతం చేసుకొని గోల్కొండ కిల్లాని 7 నర నెలల పాటు ఏలి 21 కోటల్ని కట్టించి ఘనత సర్దార్ సర్వాయి పాపన్న మహారాజ్ అని కొనియాడారు జై గౌడ్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వట్టికూటి రామారావు గౌడ్ ఆధ్వర్యంలో ఈనెల 10వ తారీకున హైదరాబాద్ రవీంద్రభారతి ఆడిటోరియంలో జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్న మన్నారు నీ ఉత్సవాలకి అన్ని రాష్ట్రాల గౌడ ప్రజా ప్రతినిధుల తోపాటు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొంటున్నారని తెలిపారు గౌడ బంధువులందరూ తప్పకుండాహాజరై విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో జై గౌడ్ సంగం సూర్యాపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొప్పు రామకృష్ణ గౌడ్ జై గౌడ సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు కేశగాని నాగేశ్వరరావు గౌడ్ జై గౌడ సంఘం హుజూర్నగర్ టౌన్ యూత్ అధ్యక్షులు నారగోని రఘురామకృష్ణ గౌడ్ నేరేడుచర్ల మండలయూత్ అధ్యక్షులు కాసాని నాగరాజ్ గౌడ్ భరత్ గౌడ్ వీరయ్య గౌడ్ నాగభూషణ్ గౌడ్ నరేష్ గౌడ్ విజయ్ గౌడ్ కార్యక్రమంలో పాల్గొన్నారు

విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి

పాలకవీడు ఆగస్టు 06 ప్రతినిధి:సూర్యాపేట జిల్లా పాలక వీడు మండలం మూసి ఒడ్డు సింగారం లో కంఠమహేశ్వర సురమాంబ గుడి ముందు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వారోత్సవ గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జై గౌడ్ సంఘం జాతీయ ఉప అధ్యక్షులు నారగోని శంకర్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వారోత్సవాలను విజయవంతం చేయాలని కోరుతూ గోడ పోస్టర్ని ఆవిష్కరించిన సందర్భంగా మాట్లాడుతూ కళ్ళు గీస్తే ఏమొస్తుంది కొడితే గోల్కొండ కిల్లాని కొట్టాల నే లక్ష్యంతో కేవలం 12 మంది సైన్యంతో మొదలుపెట్టి 12వేల సైన్యాన్ని తయారు చేసుకొని మొగులు సామ్రాజ్యాన్ని అష్టగతం చేసుకొని గోల్కొండ కిల్లాని 7 నర నెలల పాటు ఏలి 21 కోటల్ని కట్టించి ఘనత సర్దార్ సర్వాయి పాపన్న మహారాజ్ అని కొనియాడారు జై గౌడ్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వట్టికూటి రామారావు గౌడ్ ఆధ్వర్యంలో ఈనెల 10వ తారీకున హైదరాబాద్ రవీంద్రభారతి ఆడిటోరియంలో జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్న మన్నారు నీ ఉత్సవాలకి అన్ని రాష్ట్రాల గౌడ ప్రజా ప్రతినిధుల తోపాటు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొంటున్నారని తెలిపారు గౌడ బంధువులందరూ తప్పకుండాహాజరై విజయవంతం చేయాలని కోరారు ఈ జై గౌడ్ సంగం సూర్యాపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొప్పు రామకృష్ణ గౌడ్ జై గౌడ సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు కేశగాని నాగేశ్వరరావు గౌడ్ జై గౌడ సంఘం హుజూర్నగర్ టౌన్ యూత్ అధ్యక్షులు నారగోని రఘురామకృష్ణ గౌడ్ నేరేడుచర్ల మండలయూత్ అధ్యక్షులు కాసాని నాగరాజు గౌడ్ పెద్ద గౌడు కాకునూరి సైదులు గౌడ్ రావుల కోటయ్య గౌడ్ రావుల కొండల గౌడ్ పులి వెంకన్న గౌడ్ కందిమల్ల కోటయ్య గౌడ్ చిత్తలూరి సోమరాజుగౌడ్ అంతటి సతీష్ గౌడ్ పాల్గొన్నారు

రాష్ట్రంలో విద్యారంగం, సంక్షేమ రంగాన్నీ గాలికొదిలేసి
గాలిమోటార్లో తిరుగుతున్న సీఎం రేవంత్

మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 6:- ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జూలై 30 నుంచి ఆగస్టు 6 వరకు సంక్షేమ హాస్టళ్ళ సంరక్షణ ప్రభుత్వ విద్య పరిరక్షణకై చేపట్టిన సంఘర్షణ సైకిల్ యాత్ర ముగింపు సందర్భంగా పట్టణంలో 3,000 మంది విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బహిరంగ సభ నిర్వహించారు. బహిరంగసభలో ముఖ్యఅతిథి రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ నాగరాజు మాట్లాడుతూ గత 8 రోజులపాటు నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఎండల్లో ఎన్నుకుంటూ వానల్లో తడుచుకుంటూ విద్యార్థుల సమస్యలను అధ్యయనం చేసిన నల్గొండ జిల్లా కమిటీకి యాత్ర బృందానికి ధన్యవాదాలు తెలిపారు. పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకపోవడం దుర్మార్గం అన్నారు.ఎస్సీ, ఎస్టీ ,బీసీ ,మైనార్టీ అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకులాలకు సొంతభనాలు కట్టించడంలో విఫలమయ్యారన్నారు. ఎస్సీ ,ఎస్టీ, బీసీ ,సంక్షేమ హాస్టల్ లో ఉండే పేద మధ్యతరగతి విద్యార్థులకు ఇప్పటివరకు రెండు జతల బట్టలు, దుప్పట్లు విద్యార్థులకు ఇవ్వవలసిన కనిస వస్తువులు కాస్మోటిక్ చార్జీలు, మెస్ ఛార్జీలు, విడుదల చేయకుండా విద్యార్థుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపుతుందన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు త్రాగునీరు మరుగుదొడ్లు లేక విద్యార్థులు అనేక అవస్థలు పడుతూ విద్యను కొనసాగిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పెట్టే మధ్యాహ్న భోజనం పది రూపాయలతో విద్యార్థులు రుచికరమైన భోజనం ఏ విధంగా తింటారో రాష్ట్ర సీఎం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నల్గొండ జిల్లాలో సైకిల్ యాత్రలో కొన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినిలు మధ్యాహ్న భోజనం బాగాలేక కడుపునిండా భోజనం తినలేక ఆరోగ్యం సహకరించకున్నా తరగతి గదిలో పాఠాలను వినాల్సి వస్తుందని విద్యార్థులు యాత్ర దృష్టి కి తీసుకురావడం జరిగిందన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న ప్రభుత్వ పాఠశాలలను గురుకులాలను కస్తూర్బా గాంధీ బాలిక పాఠశాలలను అభివృద్ధి చేయకుండా వందల కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ పేరుతో అనేక అవినీతి అక్రమాలకు కాంట్రాక్టర్ల కమిషన్ల కోసం తాపాత్రయపడుతున్న తప్ప విద్యారంగాన్ని అభివృద్ధి చేయడంలో ఏమాత్రం ముందుకు పోవడం లేదని అన్నారు. రేవంత్ రెడ్డి సర్కార్ కన్నతల్లికి అన్నం పెట్టకుండా పిన్న తల్లికి బంగారు గాజులు చేపిస్తుందంటే నమ్ముమామని ఉన్న ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేయకుండా ఉన్న విద్య సంస్థలను అభివృద్ధి చేయకుండా ఇంటిగ్రేటెడ్ స్కూల్లో 5000 మందిని ఒకే చోట ఉంచి చదివించడం ఏ విధంగా సాధ్యమైతుందో ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సమస్యలు పరిష్కారం కాకపోతే భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులను కూడా కట్టి కాంగ్రెస్ ప్రభుత్వం మీద బలమైన విద్యార్థి సమరశీల పోరాటాలకు విద్యార్థులు కానీ సిద్ధం చేస్తామని బలమైన పోరాటాలు నడిపిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మూడావత్ రవినాయక్, కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు పరశురాం, ఐద్వా జిల్లా అధ్యక్షులు వరలక్ష్మి, మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్ఎఫ్ఐ నాయకులు ధీరావత్ శ్రీను నాయక్, రాష్ట్ర కమిటీ సభ్యులు కుర్ర సైదా నాయక్, కుంచం కావ్య,కోరే రమేష్, ముస్కు రవిందర్,మారుపాక కిరణ్, స్పందన, జగదీష్ జగన్ నాయక్, వీరన్న, సంపత్ ప్రసన్న రాకేష్ భార్గవ్ ప్రణిత్,సూర్య,రమేష్,వినోద్,సిద్ధు,శంకర్ సూర్య రమేష్ మణి పాల్గొన్నారు

జాతీయనులిపురుగులనిర్మూలన దినోత్సవం విజయవంతంచేయాలి

జనగామ నవభూమి ప్రతినిధి: జాతీయ నులి పురుగుల నిర్మూల దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధికారులను ఆదేశించారు.ఈ నెల11న నిర్వహించనున్న జాతీయనులిపురుగులనిర్మూలన దినోత్సవం సందర్భంగా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్తో కలిసి కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ వివిధ శాఖల అధికారులతో జిల్లాస్థాయి టాస్క్ ఫోర్స్ సమావేశాన్ని బుధవారం నిర్వహించారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,1నుండి19సంవత్సరాల వయసు గల వారందరికీ నులిపురుగులను నివారించే ఆల్బెండజోల్మాత్రలనుఅందించా లన్నారు.జిల్లాలో 1,13,888 పిల్లలను టార్గెట్గా గుర్తించామని అంగన్వాడి పాఠశాలలన్ని విద్యా సంస్థలు,కళాశాలలు,పాఠశాల పిల్లలకు మాత్రాలను అందించా లన్నారు ఈమాత్రలతో పిల్లల్లో రక్తహీనత,బుద్ధిమధ్యం, చదువుల పట్ల ఏకాగ్రత పెంపొందుతుందని ఆన్నారు.సబ్ సెంటర్,పీహెచ్సిలో మాత్రలు అందుబాటులో ఉన్నాయని,విద్యాశాఖ, ఏఎన్ఎం, అంగన్వాడీలు సమన్వయంగా పనిచేసే ఎఒక్కరిని విడిచి పెట్టకుండా మాత్రలను వేయాలని ఆన్నారు.భోజనం తర్వాతనే ఆల్బెండజోల్ మాత్రలు వేయించా లన్నారు. మాత్రలు వేసే ప్రదేశంలో తగినంత త్రాగునీరు అందుబాటులో ఉంచుకోవాలన్నారు.అర్బెండజోల్ మాత్రల ఉపయోగాలపై కళా జాతర బృందాలు,మహిళాసమాఖ్యలతో విస్తృత అవగాహన కల్పించి, పిల్లలందరూమాత్రలుతీసుకునేలా ప్రోత్సహించాలన్నారు.ప్రతి పాఠశాల, కళాశాల నుండి ఒక ఉపాధ్యాయుడిని లేక లెక్చరర్ను నోడల్ఆఫీసర్గా ఎన్నుకోని.సంయుక్తంగా పాఠశాలలు, కళాశాలలు ఎన్డిఓ కార్యక్రమంలో పాల్గొనాలన్నారు.ఎట్టి పరిస్థితులో మాత్రలు ఇంటికి ఇవ్వరాదని స్కూల్ గ్రూప్లుండితల్లిదండ్రులకు సమాచారం పంపించాలన్నారు పేరెంట్స్ కమిటీమీటింగ్నిర్వహించి తల్లిదండ్రులకు నట్టల నివారణ కార్యక్రమ%శీ% గురించి ముందుగానే తెలియజేయాలన్నారు. ఎన్ డి డి రోజు పిల్లలు అందరూ హాజరు అయ్యేటట్లు చూడలని ప్రభుత్వ ప్రైవేటు,మిషనరీ పాఠశాలల పిల్లలందరిని కార్యక్రమములో పాల్గొనేటట్లు మానటరింగ్ చేయాలన్నారు.ఎన్డిడి కార్యక్రమ%శీ% తరువాత ఖచ్చితమైన రిపోర్ట్ వైద్యశాఖకు పంపించాలాన్నారు అంగన్వాడి సెంటర్లో చిన్న పిల్లలు ఉంటారు కనుక మాత్రలను (1/2 మాత్ర) నీటిలో గాని, పాలలో గాని కరిగించిమింగించాలన్నారు.కార్య క్రమ%శీ% తరువాత ఖచ్చితమైన రిపోర్ట్ వైద్య సిబ్బందికి అందించా లన్నారు.గ్రామస్థాయిలో ఆగ్రామ%శీ% చుట్టూ ప్రక్కల నివాస యోగ్య ప్రదేశాలలో ప్రజల అవగాహన కొరకు టామ్ టామ్ చేయించవలె నన్నారు.ఎన్డిడి కార్యక్రమ%శీ%లో ప్రైవేటు పాఠశాలయాజమాన్యుల పాత్ర చాలా కీలకమైనదని,ప్రైవేటు యజమానులు తమకు సంబంధించిన పాఠశాలలోని పిల్లలకు ఎన్డిడి కార్యక్రమంరోజున తప్పకుండా మాత్రలుమింగించాలి అని పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులకు ఆదేశాలు జారీ చేయలన్నారు.ఈసమావేశంలో విద్యా,వైద్య, పంచాయతీ రాజ్, మున్సిపల్, అంగన్వాడీ తదితర శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు

తపస్ ఆధ్వర్యంలో ఘనంగాప్రొఫెసర్ జయశంకర్ జయంతి

చేగుంట ఆగస్టు 6 నవభూమి: తపస్ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని చేగుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చేగుంటలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తపస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమాన్ని గల్లి నుంచి ఢిల్లీ దాకా తీసుకువెళ్లిన గొప్ప వ్యక్తి అని,1969 తెలంగాణ ఉద్యమంలోనూ, అంతకు ముందు నాన్ ముల్కీ ఉద్యమంలో, సాంబార్-ఇడ్లీ గోబ్యాక్ ఉద్యమంలో పాల్గొన్నారు అని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై పలు పుస్తకాలు రచించారు అని, జయశంకర్ జ్ఞాపకార్థం జయశంకర్ జిల్లా ను ఏర్పాటు చేశారు అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తపస్ మండల అధ్యక్షులు రావుల వెంకటేష్, తపస్ జిల్లా కార్యదర్శి సుమతి,భవాని, శ్రీనివాస్,రఘుపతి, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాల వారోత్సవాల అవగాహన కార్యక్రమం



గరిడేపల్లి నవభూమి గరిడేపల్లి మండలం ఎంపీడీవో ఆఫీస్ లో తల్లిపాల వారోత్సవాల అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు . ఈ కార్యక్రమం ఆగస్టు 1 తేదీ నుంచి 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఐసిడిఎస్ సూపర్వైజర్ రేవతి తెలిపారు ఈ కార్యక్రమంలో గరిడేపల్లి ఎంపీడీవో ఆర్.సరోజ. ఎంఈఓ చిత్ర నాయక్.డాక్టర్ నరేష్ అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

ఇంద్గుల్లా, చేరుపల్లి, వేములపల్లిలో తల్లి పాలవారోత్సవాలు

మిర్యాలగూడ నవభూమి ఆగస్టు 6:- దామరచర్ల ప్రాజెక్టు పరిధిలోని ప్రాజెక్టు ఆఫీసర్ ఎన్. చంద్రకళ ఆధ్వర్యంలో మాడ్గులపల్లి మండలం ఇందుగుల్లా, చెరువుపల్లి గ్రామాల్లో,వేములపల్లి మండలం వేములపల్లి 3 అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో పరిమి రజిని, లక్ష్మిలు ఆయా కేంద్రాల్లో మాట్లాడుతూ గర్భిణిగా ఉన్నప్పుడు నుంచే సరైన పోషకాహారం తీసుకోవాలని , బిడ్డ పుట్టిన వెంటనే ముర్రు పాలు పట్టించాలని తల్లిపాల లో కొలెస్ట్రామ్ ఉంటుందని బిడ్డకు తల్లిపాలు రోగ నిరోధక శక్తిని పెంచుతాయని తల్లిపాలలో అన్ని రకాల విటమిన్స్ పోషకవిలువలు ఉంటాయని తప్పనిసరిగా బిడ్డ పుట్టినప్పటినుంచి ఆరు నెలలు నిండే వరకు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టించాలని ఏడవ నెల నుండి రెండు సంవత్సరాల వరకు అనుబంధ ఆహారంతో పాటు తల్లిపాలు కొనసాగించాలని అన్ని టీకాలు వేయించాలని తల్లులకు తెలిపారు. తదుపరి గృహలు సందర్శించారు. సూపర్వైజర్ పరిమి రజని, అంగన్వాడీ టీచర్స్ రజిత, శశికళ, ఏఎన్ఎం శైలజ ,కవిత ఆశా వర్కర్స్, ఆయా వినోద, మాట్లాడుతూ గర్భిణిగా ఉన్నప్పుడు నుంచే సరైన పోషకాహారం తీసుకోవాలని , బిడ్డ పుట్టిన వెంటనే ముర్రు పాలు పట్టించాలని తల్లిపాల లో కొలెస్ట్రాల్ ఉంటుందని బిడ్డకు తల్లిపాలు రోగ నిరోధక శక్తిని పెంచుతాయని తల్లిపాలలో అన్ని రకాల విటమిన్స్ పోషకవిలువలు ఉంటాయని తప్పనిసరిగా బిడ్డ పుట్టినప్పటినుంచి ఆరు నెలలు నిండే వరకు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టించాలని ఏడవ నెల నుండి రెండు సంవత్సరాల వరకు అనుబంధ ఆహారంతో పాటు తల్లిపాలు కొనసాగించాలని అన్ని టీకాలు వేయించాలని తల్లులకు తెలిపారు. సూపర్వైజర్ లక్ష్మి, ఐసిపిఎస్ కౌన్సిలర్ రమణి, టీచర్స్ నాగమణి సునంద వరలక్ష్మి, జడ్పిహెచ్ ఎస్ హెడ్ మాస్టర్ వినోద్ కుమార్, వనజాత, హెల్త్ సూపర్వైజర్ నర్సయ్య గారు,అంగన్వాడీ టీచర్లు షకీరా బాను,హేమలత, పద్మ , ఆయా సోమమ్మా,ఆశాలు కోటమ్మ,సావిత్రి, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

వీపనగండ్ల ఆగస్టు 6 నవభూమి: వీపనగండ్ల మండల కేంద్ర పరిధిలోని తూముకుంట ప్రభుత్వ పాఠశాలలో, అంగన్వాడి కేంద్రంలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ,,, ఆశయం కోసం పనిచేసే వ్యక్తులలో జయశంకర్ ఒకరని అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ నమ్మిన సిద్ధాంతం కోసం తెలంగాణ ఏర్పాటు వరకు అలుపెరిగిన పోరాటం చేసిన వ్యక్తి అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం అలుపెరుగని ఉద్యమం చేసిన గొప్ప నాయకుడు ప్రొఫెసర్ జయశంకర్ అని అన్నారు ఉపాధ్యాయులు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ వెంకటేశ్